నేటి దినపత్రిక
సూర్య
బుధవారం
13 మార్చి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# బాలినేనికి బిగ్ షాక్

**వైకాపాను వీడనున్న వాసన్న అనుచరుడు నల్లమల్లి బాలు**

**నేడు దామచర్ల సమక్షంలో టిడిపి తీర్థం**

**ఒంగోలు వైసిపిలో అనతికాలంలోనే ఎదిగిన బాలు**

**మహా ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు**

**బాలినేనితో ఒంగోలు అభివృద్ధి జరగడం లేదంటూ బాలు ఆవేదన**

ఒంగోలు, మేజర్‌న్యూస్: బాలినేనికి బిగ్ షాక్ తగిలింది. వాసన్న అనుచరుడు, వైసిపి కీలకనేత నల్లమల్లి బాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడనున్నారు. నేడు టీడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సమక్షంలో అనుచరులతో తెలుగుదేశం పార్టీలోకి చేరనున్నారు. దీంతో ఒంగోలు వైసీపిలో అలజడి మొదలైంది.





### బాలినేనికి ఎదురుదెబ్బ

శాసన సభ్యులు బాలినేని అనుచరునిగా పేర్కొందిన నల్లమల్లి బాలు వైసీపిని వీడటంతో ఆ పార్టీలో అలజడి మొదలైంది. 2006లో ఇంజనీరింగ్ పూర్తిచేసి వ్యాపారంలో అడుగుపెట్టారు. 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మొదటి ఒంగోలు నగర వాణిజ్య విభాగం అధ్యక్షునిగా చేశారు. 2020లో మహా ఫౌండేషన్ స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా పని చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజెన్స్ అధ్యక్షునిగా పని చేశారు. పార్టీలో చేరిన అనతికాలంలో తన డివిజన్‌లో మంచి పట్టు సంపాదించారు. మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు కూడా ముందుగానే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

### మహా ఫౌండేషన్ ద్వారా సేవలు

వైసీపి పార్టీ నేతగానే కాకుండా మహా ఫౌండేషన్ స్థాపించి పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు

మిగతా 3లో

# వైకాపాలో అసమ్మతి సెగలు

**పల్లెపల్లెకు సురేష్ కార్యక్రమంతో బట్టబయలు**

**బింగినపల్లి సర్పంచ్ వర్గం కార్యక్రమానికి దూరం**

**పాదుపు సంఘాల సభ్యులతో కార్యక్రమం నిర్వహణ**

**ఒకే రోడ్డులో అభివృద్ధి పనులకు వేర్వేరు శిలాఫలకాలు**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు రాజుకుంటూనే ఉన్నాయి. గత కొంతకాలంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొండేపి నియోజకవర్గ సమన్వయకర్తగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని గ్రూపులను పూర్తిస్థాయిలో నిలువరించలేకపోయారని విమర్శలు మరోసారి బట్టబయలయ్యాయి. మంత్రి సురేష్ ఇటీవల పల్లెపల్లెకు సురేష్ అన్న పేరిట గ్రామాల్లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం ఈ కార్యక్రమాన్ని బింగినపల్లి పంచాయతీలో నిర్వహించారు. అనుకున్న స్థాయిలో ఆదరణ లభించలేదు. బింగినపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలున్నాయి. ఓ వర్గానికి గ్రామపంచాయతీ సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి కుమారుడు జెట్టి జానకిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో వర్గానికి మండల అధ్యక్షులు రవికుమార్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. అయితే పల్లెపల్లెకు సురేష్ కార్యక్రమాన్ని రవికుమార్‌రెడ్డి కన సన్నలలోనే జరిగింది. ఆ వర్గమే హడావుడి చేసింది. గ్రామపంచాయతీ సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి ఆమె కుమారుడు వారి అనుచర వర్గం ఈ కార్యక్రమంలో పూర్తిగా పాల్గొనలేదు.





బింగినపల్లి పంచాయతీలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విజయలక్ష్మి వర్గానికి జనాధిక్యత అధికంగా ఉంది. సర్పంచ్ వర్గానికి చెందిన అనుచరులు పంచాయతీ పరిధిలోని పెద్దన్నపాలెంలో ఇటీవల ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి నిధులు రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశారు. రవికుమార్ రెడ్డి అనుచరులు జిజిఎండి నిధులు మరో రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డును నిర్మించారు. ఒకే రోడ్డులో వేరువేరుగా రెండు వర్గాలు చేసిన అభివృద్ధి పనులకు రెండు శిలాఫలకాలు ఏర్పాటు చేశారు. రవికుమార్ రెడ్డి అనుచరులు నిర్మించిన రోడ్డు మాత్రమే మంత్రి మంగళవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి కుటుంబీకులు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి సన్నిహిత సంబంధాలు కలిగి

మిగతా 3లో



# ఓటు రూపంలో సైకో జగన్‌కు బుద్ధి చెప్పండి

12లో...

**టిడిపికి పట్టంకట్టండి**

**ఎన్నడూలేని విధంగా ఒంగోలును అభివృద్ధి చేస్తా: దామచర్ల**

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన జగన్‌రెడ్డి: ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ జగన్ ప్రభుత్వం పై మండిపడ్డారు. పట్టణంలోని నాగులపాడు రహదారిలో గల కామేపల్లి కళ్యాణ మండపం నందు ఉత్తర అద్దంకి క్లస్టర్ ఏడు పరిధిలోని ముఖ్య పార్టీ నేతలతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో వైసిపి ప్రభుత్వ అరాచక పాలన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలుకు తెలియజేయాలని సూచించారు. నాడు అద్దంకి



పట్టణంలోని ఇల్లు లేని పేదలకు సింగరకొండ వద్ద టీట్కో గృహాలను 90 శాతం మేర పూర్తి చేయడం జరిగిందని మిగిలిన 10 శాతం పనులు కూడా వైకాపా ప్రభుత్వం పూర్తి చేయకపోగా ఆ ఇళ్లపై జగన్ రెడ్డి అప్పు తీసుకొచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అద్దంకి పట్టణ ప్రజల శాశ్వత మంచినీటి పరిష్కారమే లక్ష్యంగా 82 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అయితే ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న పనులు పూర్తి కాకపోవటం బాధాకరమన్నారు. ప్రతి ఒకరు ఎప్పటికప్పుడు ఓటరు జాబితా

మిగతా 3లో

## 490 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నందమూరి తారకరామా రావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 490 వ రోజు ముత్తాయ పాలెం కి చెందిన తాతా అక్షర పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు నరేష్-దుర్గాభవాని సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు.

## జగనన్న కాలనీలో బ్రాహ్మణ కుటుంబీకులకు సాయం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: భావపురి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో దేవలరాజు మాధవ్ ,రాధికా, ధర్మాపురం ఆంజనేయ ప్రసాద్ ,నిర్మల, రామచంద్ర ప్రసాద్, పద్మజా, రూపవగుడి శ్రీనాథ్, సుధాదేవి,సాయి శేఖర్ బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అభ్యర్థన మేరకు జగనన్న కాలనీలో బ్రాహ్మణ కుటుంబీకులకు పది లక్షల రూపాయలు చెక్కులు అందజేశారు. పేదవారైనటువంటి పది మందిని గుర్తించి వారికి రూపన గుడి రమణ ద్వారా 10 లక్షల చెక్కులను అందజేశారు. జగనన్న కాలనీలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన లబ్ధిదారులు వారికి ధన్యవాదములు తెలియజేసి వారిని మర్యాదపూర్వకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు ఎన్.శ్రీహరి ప్రకాష్,సోమరాజు శ్రీనివాసు ,పి శ్రీకాంత్ ,కే మోహన్ శ్రీనివాసు ,ఆలూరు నాగరాజు ,బి శ్రీరామచంద్ర మూర్తి, పార్థసారథి మిగిలిన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ గుడిలో పూజలు నిర్వహించిన వి హెచ్ పీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పోలేరమ్మ గుడి ఆవరణలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో మణి ద్వీప వర్ణన, అష్టలక్ష్మి స్తోత్రం పఠనం చేసి అనంతరం పండు తాంబూలం బండ్రెడ్డి రజిని మహిళలకు అందించారు. ఈ కార్యక్రమం లో శివన్నారాయణ, సింగారావు, మద్దుల వెంకటేశ్వరావు,గృహలక్ష్మి, లలిత, కళ, విజయ,, వెంకట రమణ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఖాజా హుస్సేన్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన షేక్ కాజా హుస్సేన్‌కి ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర సంయూక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ముస్లిం సంక్షేమ సంఘం వారికి ఖాజా ధన్యవాదములు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతని తాను పూర్తిగా న్యాయం చేస్తానని ముస్లింల హక్కుల కొరకు పోరాడుతానని తెలిపారు.

# బాపట్లకు నేనే రాజు నేనే మంత్రి: కోన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల గడిచిన పదేళ్లలో ఎంతోమంది ద్వితీయశ్రేణి నాయకుల్ని తయారు చేశా బాపట్ల వైఎస్ఆర్సిపి నుండి ఎవరు పోటీ చేసిన గెలుస్తారని సీఎం జగన్మోహన్ రెడ్డికి చెప్పానని వెల్లడించారు కోన రఘుపతి.బాపట్ల పట్టణం రథం బజార్ సెంటర్ నందు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కోన రఘుపతి మాట్లాడుతూ గత పదేళ్లలో వైసీపీని బాపట్లలో తిరుగులేని శక్తిగా తయారు చేశా.ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి నేను వైసీపీ కార్యకర్తనని చెప్పుకునేలా పనిచేశా.మళ్లీ బాపట్ల టికెట్ నాదే. ఈ విషయంలో ఎలాంటి అనుమానమే లేదు. తనకు ఈసారి టికెట్ లేదని కొందరు ప్రచారం చేస్తుంటే హాస్యాస్పదం అనిపిస్తుంది.బాపట్ల నాకన్నా మెరుగైన నేత ఉంటే టికెట్ ఇవ్వమని జగన్ తో చెప్పా. బాపట్లలో నేను ఉన్నా లేకున్నా వైసిపి తిరుగులేని శక్తిగా తయారు చేస్తారని పదేళ్ల క్రితమే జగన్మోహన్ రెడ్డికి చెప్పా. ఇక్కడ రఘుపతి కాదు ముఖ్యం స్థానికంగా పార్టీ బలోపేతం కావడం ముఖ్యం.ఈ పదేళ్లలో ఎంతో మందిని ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచ్ లుగా చేశాననే తృప్తి మిగిలింది.బాపట్ల నుంచి సిద్ధం సభకు 14,000 మంది తరలి వెల్లడం శుభపరిణా మం. బాపట్లలో వైసీపీకి ఆదరణ రోజు రోజుకి పెరుగుతుంది.వచ్చే ఎన్నికల్లో బాపట్లలో పోటీ జగన్, చంద్రబాబు కు మధ్యే.రానున్న ఎన్నికల్లో బాపట్ల ఎమ్మెల్యే, ఎంపీ



అభ్యర్థి ఇద్దర్ని గెలిపించి సీఎం జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ అసెంబ్లీ పరిశీలకురాలు పొన్నూరు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రూత్, వైయస్సార్సీపి బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు,నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రదేశాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన బాపట్ల జిల్లా పోలీస్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ ల పరిధిలో కేంద్ర సాయుధ బలగాల తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు.ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని, ప్రజలకు భద్రత, భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో మార్చి11 సోమవారం నాడు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించినారు.బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం, డీఎం పల్లె తదితర ప్రాంతాలలో బాపట్ల డిఎస్పి సిహెచ్. మురళి కృష్ణ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సీఐ యూ.శ్రీనివాసులు, వారి పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహి



ంచారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడైనా ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగే అవకాశం ఉన్న యెడల వెంటనే టోల్ ఫ్రీ నంబర్ లు 100, 112 లకు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు సమాచారం అందించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు.

## విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు వొ త్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సామాజిక సేవా కార్యకర్త అన్న సుశీల తెలియజేశారు. మంగళవారం వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా మెటీరియల్స్ పంపిణీ చేశారు. పాముల మరియమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు పాముల అని ల్ పరీక్షా మెటీరియల్ కిట్స్ అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సుశీల మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. కా ర్యక్రమంలో పాముల అనిల్,దళిత నా యకులు బుస్సా నాగరాజు,వీఆర్వో సామ్రాజ్యం, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు పద్మజ, పాముల సాయి చరణ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస 189వ జయంతి వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరికి ఉన్న అసలు బంధం భగవంతుడే అనే సత్యం ప్రతి వ్యక్తి గమనించాలి, భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస అన్నారని రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి నటరాజన్ తెలిపారు.భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస 189వ జయంతి పురస్కరించుకుని మంగళవారం స్థానిక రామకృష్ణ సేవా సమితి ధ్యాన మందిరంలో ఉదయం 9.00 గంటలకు ప్రత్యేక పూజ, హోమం, భజన, ప్రసాద వినియోగం జరిగాయి. సాయంత్రము 6.30 కు. ఆరాత్రికము,రామకృష్ణ జీవితం, సందేశం గురించి ఉపన్యాసము, సంకీర్తన కార్యక్రమాలు జరిగాయి. పట్టణంలోని రైలుపేట శారదాపురి లో ఉన్న పోలేరమ్మ తల్లి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, నారాయణ సే



వ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి కార్య దర్శి నటరాజన్, నరేష్, సురేష్, శ్రీ రామకృష్ణ సేవా సమితి కార్యకర్తలు, సమితి విద్యార్థులు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

బాపట, మేజర్‌న్యూస్: ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యే నాటికి నోడల్ అధికారులందరూ తమ తమ విభాగాల విధులను ప్రణాళికాబద్ధంగా రచించుకుని సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికలు సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో 16 విభాగాలు తమ తమ భాధ్యతలను సంపుర్ణంగా నెరవేర్చి ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు తోడ్పడాలన్నారు. ప్రతి



విభాగం వారి విధులకనుగుణంగా ముందస్తు ప్రణాళిక రచించుకుని, అందుకనుగుణంగా కార్యాచరణ తయారు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రతి విభాగం ముఖ్యమైనదేనని ఎవరి విధులు వారు భాద్యతతో నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం పనికిరాదని, అటువంటి వారు తగిన మూల్యం చెల్లించు కోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు రెండు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి షెడ్యూల్ తయారీ కి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవనాల నిధులు రూ 50 లక్షలు ఎక్కడ ?

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో పలు ఎస్సీ,ఎస్టీ కాలనీలలో దళిత,గిరిజన ప్రజల ఉపయోగార్ధము గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రివర్యులు నక్కా ఆనంద బాబు రూ 50 లక్షలతో 6 కమ్యూనిటీ భవనాలు మంజూరు చేసినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా తెలిపారు. మంగళవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరులతో మా ట్లాడు తూ అద్దేపల్లి ఎస్టీ కాలనీకి రూ 10 లక్షలు, భట్టిప్రోలు అల్లూరు కాలువ కట్ట మీద యానాదులకు రూ 8 లక్షలు, భట్టిప్రోలు మహాత్మా గాంధీ ఎస్టి కాలనీ యా నాదులకు రూ 8 లక్షలు, రైలుపేట యానాది కాలనీకి రూ 8 లక్షలు,అద్దేపల్లి



దళితవాడకు రూ 8 లక్షలు, అద్దేపల్లి ఇందిరా ఎస్సీ కాలనీ కు రూ 8 లక్షలతో వెరసి 6 కమ్యూనిటీ భవనాలకు రూ.50 లక్షల సబ్ ప్లాన్ నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వుల సంఖ్య జీవో.ఆర్టీ.నెం. 71,సం 2019 ఫిబ్రవరి 6వ తేదీ న అప్పటి సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు ఆనందబాబు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని సాయిబాబా తెలిపారు. వైసిపి కి దళిత,గిరిజనులు అండగా నిలిచినప్పటికీ,జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భట్టిప్రోలు గ్రామంలోని దళిత,గిరిజన కాలనీలకు మంజూరు చేసిన కమ్యూనిటీ భవనాల నిర్మాణంలో స్థానిక మంత్రి మేరుగ నాగార్జున వివక్ష చూపి, మంజూరైన నిధులతో పనులు చేయించని కారణంగా భట్టిప్రోలు గ్రామపంచాయతీ ఏరియాలోని ఎస్సీ,ఎస్టీ కాలనీలలో ఆరు కమ్యూనిటీ భవనాల నిర్మా ణ పనులను, వ్యూహం ప్రకారం అటకెక్కించి, సంత నూ తలపాడు కు పరార్ అవ్వడం జరిగిందని సాయి బాబా విమర్శించారు. సాంఘిక సంక్షేమ శాఖకు మం త్రిగా వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడుగా ఎన్నికై న మేరుగ నాగార్జున తన స్వంత నియోజకవర్గంలో దళిత, గిరిజనులకు మంజూరైన 6 కమ్యూనిటీ భవనాల నిర్మాణంలో మంత్రి అసమర్ధత కారణంగా, ఐదు సంవత్సరాలుగా నిర్మాణ పనులు ప్రారంభిం చటానికి చర్యలు తీసుకోకుండా దళిత గిరిజనులకు తీరని ద్రోహం చేశారని,ఈ విషయాన్ని భట్టిప్రోలు గ్రామంలో ని దళిత, గిరిజన కాలనీల లోని ప్రజలు వాస్తవాలు గ్రహిం చాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రజల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం పాటుపడే తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు గెలుపునకు ప్రజలు కృషి చేయాలని సాయిబాబా విజ్ఞప్తి చేశారు.

# సమాన హక్కుల సాధన కోసం మహిళలు ఉద్యమించాలి



**ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఐద్వా జిల్లా కార్యాలయం యల్.బి.జి.భవన్ వద్ద సీనియర్ నాయకురాలు వై. అంజనీదేవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందే 1936 లో కృష్ణా జిల్లా గరికపర్రు లో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ఏర్పడిందని, ఆ కాలంలోనే మహిళలకు భర్త ఆస్తిలో హక్కు కావాలని పోరాడారని తెలిపారు. దేశ సంపదను దోచుకుంటూ ప్రజలను బానిసల్లా చూస్తున్న నాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమం లో అనేక మంది మహిళలు వీరోచితంగా పాల్గొన్నారని అన్నారు. అనేక రాష్ట్రాల్లో పనిచేస్తున్న మహిళా సంఘాలు కలిసి 1981 మార్చి 10 నుండి 12 వరకు మద్రాసు లో మొదటి మహాసభ జరుపుకొని ఒకే పేరు తో సంఘం ఉండాలని తీర్మానం చేశారన్నారు. అలా ఆలిండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోషేషన్ ఐద్వా ఏర్పడిందని తెలిపారు. నాటి నుండి స్త్రీ పురుష సమానత్వం కోసం, మహిళా హక్కుల సాధన కోసం దేశ వ్యాప్తంగా పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా, మద్యం, మత్తు పదార్థాలు నిషేధించాలని అనేక ఆందోళనలు చేసింద అన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వాడ వాడలా ఐద్వా జెండా ఆవిష్కరణలు, సభలు, సమావేశాలు జరుగుతున్నాయని అన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిళ మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్త్రీ పురుషులకు సమానహక్కులు ఇచ్చిందని కేంద్రలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా హక్కులు కాలరాయబడుతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మహిళలను వంటింటికే పరిమితం చేసే మనుధర్మ శాస్త్రాన్ని సమాజంపై రుద్దుతుందన్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాల్లో మహిళలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాల్లు జి.ఆదిలక్ష్మీ, కె.రాజేశ్వరి, జి.కళ్యాణి, బి.గోవిందమ్మ, యన్.భవాని, బి.నాగరాణి, బి.అనూరాద, కె. గురవమ్మ పాల్గొన్నారు.

## వైకాపాలో అసమ్మతి సెగలు

**మొదటి పేజీ తరువాయి** ఉండడంతో ఆయన నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డు మాత్రం ప్రారంభానికి నోచుకోలేదు. ఒకే రోడ్డులోని రెండు శిలాఫలకాలలో ఒకటి మాత్రమే ప్రారంభించడంతో గ్రామస్తులు విష్మయానికి గురయ్యారు. పల్లెపల్లెకు సురేష్ కార్యక్రమంలో గ్రామంలోని డ్వాక్రా సభ్యులను సైతం బలవంతంగా బెదిరింపులకు గురిచేసి పాల్గొనేలా చేశారు. గ్రామ ప్రజలకంటే వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధికంగా కనిపించారు. అత్యధిక జనాదరణ కలిగిన విజయలక్ష్మి కుటుంబీకులు క్రియాశీలకంగా లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలు వస్తాయని చర్చ మొదలైంది.

## బాలినేనికి బిగ్ షాక్



**మొదటి పేజీ తరువాయి** చేపట్టారు. కరోనా సమయంలో అనేక వేల మందికి మంగమ్మ కాలేజ్ బైపాస్ జంక్షన్‌లో భోజన ఏర్పాట్లు చేసి జిల్లాలో అత్యున్నత పేరున్న సేవావంతునిగా ఎదిగారు. కరోనా సమయంలో చేసిన సేవలకు గాను గౌరవ డాక్టరేట్‌ను కూడా అందుకున్నారు.

**నేడు టిడిపిలోకి నల్లమల్లి బాలు**

నేడు నల్లమల్లి బాలు తెలుగుదేశం పార్టీలోకి వెళ్లనున్నారు. ఈ విషయాన్ని ఆయనే పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. బాలినేని హయాంలో ఒంగోలు అభివృద్ధి శూన్యం. ఎన్ని సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఒంగోలు నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరిగిన సందర్భాలు లేవన్నారు. టిడీపి పాలనలో దామచర్ల ఐదేళ్ళ హయాంలో ఒంగోలు అభివృద్ధి పరుగు తీసిందన్నారు. ఒంగోలు చుట్టుపక్కల నలుదిక్కులా రోడ్లు పోతురాజుకాలవపై పెద్దపెద్ద రోడ్లు, కొత్తపట్నానికి డబుల్ వే రోడ్లు, వెంగముక్కపాలెం రోడ్డు, కర్నూల్ రోడ్డు విస్తరణ, ఒంగోలులో డివైడర్లు కానీ, పార్కులు అభివృద్ధి కానీ అన్ని జనార్దన్ ఆధ్వర్యంలో జరిగాయి కాబట్టి, మళ్లీ జనార్దన్‌ని గెలిపించడానికి నేను ఈ పార్టీలో చేరుతున్నానని నల్లమల్లి బాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన జగన్‌రెడ్డి: ఎమ్మెల్యే గొట్టిపాటి

**మొదటి పేజీ తరువాయి** పట్ల అప్రమత్తత వ్యవహరించాలన్నారు. రాబోయే 40 రోజులు కష్టపడి పనిచేసి పార్టీకి పూర్వ వైభవం కోసం కృషి చేద్దామని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు తీసుకువచ్చిన మేనిఫెస్టోలో పొందుపరిచిన మహిళల సంక్షేమం కోసం మహాశక్తి, బీసీల రక్షణ చట్టం మరియు ప్రణాళిక బద్ధంగా పేదలందరికీ ఆర్థిక అభివృద్ధి పెంచడం కోసం పూర్ టు రిచ్ కార్యక్రమాలు చేపడతామన్నారు. సంపద సృష్టించి పేదరికం లేని సమాజం రూపొందించడమే చంద్రబాబు లక్ష్యమని వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**నవశకానికి నాంది పలికేలా చిలకలూరిపేట సభ**

ఈనెల 17న చిలకలూరిపేటలో జరగనున్న సభ నవశకానికి నాంది పలికేలా జరగనుందని అన్నారు. రాతియుగం నుండి రాష్ట్రాన్ని స్వర్ణ యుగం వైపు నడిపించేందుకే మూడు పార్టీల పొత్తు అని తెలిపారు. 2014 ఎన్నికల ఫలితాన్ని తిరగరాసేలా ఏపీలో టిడిపి జనసేన బిజెపి పొత్తుతో మళ్ళీ ప్రభంజనం సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో విధ్వంసం అయిన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చేతులు కలిపిన మూడు పార్టీల పొత్తును ప్రజలు ఆహ్వానిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని మరచిన ప్రజాప్రతినిధులు నాయకులు

**పార్టీ కార్యక్రమాలు పట్టని నాయకత్వం**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని అధికార వైసీపీ ప్రజాప్రతినిధులు నాయకులు నిర్వహించకపోవడం గమనార్హం. రాష్ట్రంలో అధికారంలో ఉండి వైసీపీ అధిష్ఠానం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్లా నిర్వహిస్తున్న వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు పట్టించుకోకుండా మాకెందుకులే అన్నట్లు పట్టీపట్టనట్లు వ్యవహరించడం పట్ల కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇప్పుడు ఎన్నికల సీజన్ కావడం మిగతా పార్టీలు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ నాయకుల్లో జోష్ పెంచుతుంటే అధికారంలో ఉండి మండలంలో అన్నిపదవులు దక్కించుకుని గ్రామస్థాయిలో పటిష్టంగా క్యాడర్ ఉండి కూడా పార్టీకార్యక్రమాలు నిర్వహించకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేస్తూ మండలంలో పార్టీ పరిస్థితిపై అధిష్టానం నియోజకవర్గ నాయకత్వం ప్రత్యేకదృష్టి పెట్టాలని అదేవిధంగా రానున్న ఎన్నికలకు మండలంలో ప్రజాప్రతినిధులు నాయకులు సమన్వయంతో పనిచేసి వైసీపీకి మెజారిటీ సాధించేవిధంగా నియోజకవర్గ పెద్దలు చర్యలు తీసుకోవాలని అధికారంలో ఉండి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టించుకోక పోవడం మండలంలో పార్టీలో వర్గాలు ఏవిధంగా ఉన్నాయో అర్ధంచేసుకుని పరిస్థితిని చక్కబెట్టి ముందుముందు శ్రేణుల్లో ఉత్సహాన్ని నింపాలని పలువురు కోరుతున్నారు.

## ఈ లక్షణాలుంటే నోటి క్యాన్సర్

క్యాన్సర్.. సమాజంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్న జబ్బు. ఇటీవల కాలంలో క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరుగుతు న్నాయి. రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ మాత్రమే కాకుండా నోటి క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతున్నాయి. క్యాన్సర్ ఏదైనా ప్రారంభ దశలో పసిగట్టగలిగితే దానిని నివారించడం సాధ్యమ వుతుందని వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్ ప్రారంభ దశలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని నిపుణులైన వైద్యుల దగ్గరికి వెళ్లి చూపించుకోవడం ద్వారా గుర్తించవచ్చని చెబుతున్నారు.ప్రస్తుతం మనం నోటి క్యాన్సర్ గురించి, నోటి క్యాన్సర్ ప్రారంభ సంకేతాల గురించి తెలుసుకుందాం. నోటి క్యాన్సర్ మొదట నోటి లోపల లేదాపై భాగంలో పుండ్లుగా కనిపిస్తుంది. ఆ తర్వాత నోటి లోపల నాలుకపై తెల్లని మచ్చల రూపంలో పుండ్లుగా కనిపిస్తాయి. అలా నాలుకపై తెల్లని మచ్చల రూపంలో పుండ్లు కనిపించాయంటే నోటి క్యాన్సర్‌గా అనుమానించాలి.క్యాన్సర్ కణాలు పెరుగుతున్నాయని చెప్పడానికి ఇది ఒక సంకేతంగా చెబుతారు. నోటి క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించడం కష్టంగా ఉంటుంది. నోటి క్యాన్సర్ కారణంగా నోటి లోపల దంతాలు బాగా వదులైపోతాయి. నోటి లోపల గడ్డలుగా కనిపించడం ప్రారంభిస్తాయి. నోటి క్యాన్సర్ కారణంగా చెవిలో నొప్పి, ఏదైనా తింటున్నప్పుడు మింగడంలో కష్టం కలుగుతుంది. నోటి క్యాన్సర్ ముదిరితే కనీసం తిండి కూడా లేని పరిస్థితి వస్తుంది. నోటి క్యాన్సర్ మొదట దంతాల చుట్టూ చిగుళ్ల వాపు లాగా వస్తుంది. దవడ చుట్టూ పుండ్లు కూడా నోటి క్యాన్సర్‌కు కారణం అవుతాయి. నోరు శుభ్రం చేసిన తర్వాత కూడా నోటి క్యాన్సర్ ఉన్నవారికి నోరు దుర్వాసన వస్తుంది.దంతాలలో మార్పులు, దంతాల ఆకస్మిక నష్టం నోటి క్యాన్సర్ కు లక్షణాలు. ఇక నోటి క్యాన్సర్ ఎక్కువగా పొగాకు తీసుకునే వారిలో వచ్చే ప్రమాదం ఉంటుంది. సిగరెట్లు, బీడీలు, ఆల్కహాల్ ఎక్కువగా తాగే వారికి కూడా నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్న వ్యక్తులకు కూడా నోటి క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి నోటికి సంబంధించి వచ్చే చిన్న చిన్న సమస్యలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు అవి అతి ప్రమాదకరమైన నోటి క్యాన్సర్‌కు కారణమై చివరకు ప్రాణాలను తీసే ప్రమాదం ఉంది. అందుకే ఆదిలోనే తగిన జాగ్రత్తలు తీసుకుని వైద్యులను సంప్రదిస్తే తీవ్ర ప్రభావం నుండి బయటపడవచ్చు .

## పేదలకు మరింత చేరువుగా ప్రభుత్వ వైద్యం



కనిగిరి, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని చిన ఇర్లపాడు పంచాయితీలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు .రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు జగనన్న తీసుకొచ్చారని తెలిపారు .వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు వాగుపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి, ముద్దా బాబు, శ్రీహరిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సిద్ధారెడ్డి, ఎస్.మహేంద్రరెడ్డి, వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహ హస్తం పేదలకు అన్నదానం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కాశిరెడ్డి కాలనీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బత్తుల బ్రహ్మయ్య మూడవ వర్ధంతి సంధర్భంగా వారి కుమారులు స్నేహ హస్తం ఆధ్వర్యంలో 300 మంది పేదలకు అన్నదానం చేశారు. పేదలకు అన్నదానం చేయడం పట్ల స్నేహ హస్తం సుధీర్ కుమార్ బత్తుల కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బత్తుల రుషేంద్ర కుమార్, ప్రసాద్, మోహన్ రావు, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




**ADDANKI MUNICIPALITY**

**E-Procurement Tender Notice - 2nd Call**

| S. No. | Tender Notice No. | Name of the Work | Estimate Amount (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1. | 98/NIT/2023-24 to 102/NIT/2023-24 | Providing CC Drains and Road in Addanki Municipality under 15th FC Grants | 38.13 |

| | | | |
|---|---|---|---|
| Download Start Date & Time | : | 12-03-2024 | 5.00 PM |
| Download End Date & Time | : | 19-03-2024 | 5.00 PM |
| Receipts of Bids End Date & Time | : | 20-03-2024 | 4.00 PM |
| PQ Stage Opening Date & Time | : | 20-03-2024 | 4.30 PM |

For further Details visit "www.eprocurement.gov.in"
Contact Phone No. : 6303389234

Commissioner,
Addanki Municipality

## 328 మంది రోగులకు వైద్య పరీక్షలు



నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని ధూళిపూడి పిహెచ్‌సి పరిధిలోని బోరమాదిగపల్లి సచివాలయం వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చందోలు దేవదాసు ప్రారంభించిన శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న 328 మంది రోగులకు వైద్యులు ఎం. రత్నకుమారి, ఎ. సురేంద్ర, జి. తులసిరాజేశ్వరి, ఎ. మంజూషలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 19 మంది కంటి వైద్య పరీక్షలను చేయించుకోగా వారిలో ఇద్దరికి ఆపరేషన్ కోసం కార్పొరేట్ వైద్యశాలకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో ధూళిపూడి సిహెచ్ఓ సందిపోగు బాబురావు, సూపర్‌వైజర్లు జి. త్యాగరాజు, టి. కోటేశ్వరమ్మ, కె. స్వర్ణలత, వైద్య, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన 40 కుటుంబాలు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గుంతచెన్నంపల్లె గ్రామానికి చెందిన 40కుటుంబాలు కొత్తగిరిబాబు, ఉల్లిపాయల సుబ్బారాయుడు ఆధ్వర్యంలో మండల జనసేన కన్వీనర్ జానపాటిరాజా నాయకత్వంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు సమక్షంలో చేరారు.ఈసందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ నియోజకవర్గ సమన్వయకర్త నాగరాజు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ టిడిపి జనసేన బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు రానున్న ఎన్నికల్లో జనసైనికులు కష్టపడి పనిచేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైయస్సార్ చేయూత నాలుగో విడత సంబరాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ చేయూత 4వ విడత సంబరాలు గిద్దలూరునగర పంచాయతీ మార్కెట్ యార్డ్ ఆవరణలో మంగళవారం నమూనా చెక్కుల పంపిణీ, నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైకాపా గిద్దలూరు సమన్వయకర్త మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి హాజరై తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి తదుపరి మాట్లాడుతూ మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది కుటుంబం బాగుంటేనే ప్రాంతం బాగుంటుంది ప్రాంతం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని నమ్మిన ఏకైక వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే పేదలందరికీ ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇచ్చి రిజిస్ట్రేషన్లు ద్వారా సర్వహక్కులు కల్పించి సొంత ఇంటికల నెరవేర్చిన కళ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య వైస్ చైర్మన్లు, గిద్దలూరు రాచర్ల ఎంపీపీలు, గిద్దలూరు ఎంపీడీవో, గిద్దలూరు రాచర్ల కొమరోలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, గిద్దలూరు నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, సచివాలయం జేసిఎస్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి అభివృద్ధి కోసం పుట్టిన వైఎస్సార్ పార్టీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు.వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో ఎన్నో ఒడిదుడు కులను ఎదుర్కొని ప్రజల కోసమే సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పేరు గడించారని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం ఆనాటి కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎదిరించి ఓదార్పు యాత్రలు, ఆ తర్వాత పాద యాత్రలు చేసి పార్టీని స్థాపించారని కొనియాడారు.ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొని ధైర్యంగా పోరాడి 2019 ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారని అప్పటినుండి పేదల సంక్షేమమే ఆశయంగా పనిచేస్తూ రాష్ట్ర చరిత్రను మార్చిన గొప్ప వ్యక్తిగా ముఖ్యమంత్రి పేరు పేరు పొందారని చెప్పారు. రానున్న 2024 ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఆ దిశగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి గాదె వెంకయ్య బాబు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు

# తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి 5 కోట్ల నిధులు





రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 39 వేల రూపాయలుతో పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి ప్రారంభించినట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు తెలిపారు .మంగళవారం మండలంలోని పెనుమూడి, చాట్రగడ్డ నల్లూరి నార్త్ కామరాజు గడ్డ నార్త్, సింగుపాలెం, విశ్వేశ్వరం చోడయపాలెం, పిరాట్లంక, చెన్నుపల్లివారిపాలెం, రాజు కాల్వా , మోళ్లగుంట, తుమ్మల, కైతేపల్లి, ఊలుపాలెం, అరవపల్లి, గుడ్డికాయలంక, గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని చెప్పారు.

పేదలకు నివేసిన స్థలాలను శాశ్వత రిజిస్ట్రేషన్ చేసి అందించడం జరిగిందన్నారు.గ్రామ సచివాలయ భవనాలు సిసి రోడ్లు హెల్త్ సెంటర్లు ఆర్బికేలతో పాటు ప్రజల తాగునీటి అవసరాలకు ఓహెచ్ఎస్ఆర్ ప్లాంట్లను పైప్ లైన్ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు.సంక్షేమ పథకాలలో కులమత బేధాలు చూడకుండా అర్హత ప్రామాణికంగా అనేక కుటుంబాలకు సాయం అందించడం జరిగిందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, మండల పార్టీ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల మేడికొండ సుధాకర్ చంద్రహాసన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య,జిల్లా వ్యవసాయ సలహా సంఘం సభ్యులు తలసిల శ్రీనివాసరావు(రాజుకాల్వ శ్రీను) వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన గిద్దలూరు మండలం నరవ గ్రామానికి చెందిన ఒక మహిళకి రూ.1,20,000లు, రాచర్ల మండలం ఒద్దులవాగుపల్లె గ్రామానికి చెందిన మరొకరికి రూ.2లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన డబ్బుని అందజేసిన మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి, వారి వెంట రెండు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన 60 బీసీ కుటుంబాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని 60 కుటుంబాల వాల్మీకి నగర్ వాల్మీకులు గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం శాసన సభ్యులు కుందూరు నాగార్జునరెడ్డి సమక్షంలో వైయస్సార్ పార్టీలోకి మారారు. సాదరంగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి కుందూరు నాగార్జున రెడ్డి ఆహ్వానించారు. మండలంలో మేజర్ పంచాయతీ ముండ్లపాడు గ్రామ సర్పంచ్ పదవి విజయావకాశాలకు వాల్మీకి ఓటింగ్‌కి చాలా ప్రాధాన్యత ఉంటుంది. గతంలో శాసనసభ్యులు, సర్పంచ్ ఎన్నికల్లో వాల్మీకుల మూకుమ్మడి వోటింగ్ వలన పంచాయతీలో గెలుపుకు కీలకంగా మారిన వాల్మీకులు. చిన్న చిన్న సమస్యలతో పార్టీకి దూరంగా ఉన్న ప్పటికీ బొమ్మని వెంకటేశ్వర్లు, మండ్ల రంగస్వామీ (బువ్వన్న), ఎడమ రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 80శాతం వాల్మీకి ఓటింగ్ వైసీపీకి అనకూలమైనట్లు చెబుతున్న గ్రామస్తాయి నాయకులు, మేజర్ పంచాయతీ ముండ్లపాడు అభివృద్ధిపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని, తమకున్న నీటి సమస్య గురించి కుందూరు నాగార్జున రెడ్డికి వాల్మీకులు తెలుపగా ఖచ్చితంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, నీటి సమస్య పరిష్కారానికి వెంటనే బోర్ వేయిస్తానని కుందూరు నాగార్జున రెడ్డి గ్రామికులకు తెలిపారు. అలాగే త్వరలో గ్రామానికి వచ్చి ప్రతీ ఒక్కరిని కలుస్తాన ని తెలిపారు.

# కోడి పందాల స్థావరం పై పోలీసుల దాడి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని చింతమోటు గ్రామంలో ని దొంక రోడ్డులో నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై భట్టిప్రోలు పోలీసులు దాడి చేసిన సంఘటన మంగళవారం తెలియ వచ్చింది.భట్టిప్రోలు ఎస్ ఐ.ఎన్ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం,ఉదయం గం 7ల సమయంలో అందిన సమాచారం మీదట,సిబ్బందితో స్థావరం పై దాడి చేశామన్నారు.ఈ దాడిలో రెండు పందెం (పుంజులు)కోళ్లు,ముగ్గురు వ్యక్తులను,రూ 4,500ల నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.ఈ దాడిలో ఎస్ ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ లు సైకం నాగరాజు,గంటా మాధవ్ లు, పి.సి లు ఎం వెంకటేశ్వరరావు,కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్సిపీ ఆవిర్భావ దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ 2011.03.12 ఆవిర్భవించి 2024.03.12 నేటికీ ఎన్నో విజయాలను అధిరోహించి 13వ వసంతాలు పూర్తి చేసుకుని 14వ అడుగిడుతున్న సందర్భంగా పాత బస్టాండ్ 16వ వార్డ్ లో ఉన్న పార్టీ దిమ్మ వద్ద జండాని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ముఖ్య అతిధిగా విచ్చేసి జండా ఎగరావేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాగిత సుదీర్ బాబు, మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డీ, జె సి ఎస్ కన్వీనర్స్ చింతల రాజశేఖర్, వడ్డీమొక్కల డేవిడ్,వార్డ్ ఇంచార్జ్ %డ% సచివాలయం కన్వీనర్ సాంబ చెన్నకేశవులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి , మాజీ కౌన్సిలర్ య్యద్ పీర్, ఎం పి పి చిన్నపోతుల హరిబాబు , పిటా బాబు, చీరాల వెంకటేశ్వర్లు రెడ్డీ,ఇనపగోళ్ళ రంగరావ్, వెంకటప్పయ్య, ఇమ్మడిశెట్టి శ్రీనివాస్,చేజర్ల శ్రీనివాస్ రెడ్డీ,కోట వెంకట్ రెడ్డీ, వెంకట్రావ్, బులిరెడ్డి, మణిరెడ్డి, జోగి రాజా, ఆడే చంద్, మెడిబోయిన బ్రహ్మారెడ్డీ, నర్రావుల వెంకట్రావు,సూరగాని రమేష్, జండా కృష్ణ, మహిళా అధ్యక్షురాలు గౌర్రెముచ్చు పుష్పరాజ్యం, తమటం పద్మ, సురేపల్లి ఆదిలక్ష్మి, లక్ష్మిరాఘువ, మండల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు విశేషంగా పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్రను కలిసిన సర్పంచ్ బత్తుల



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండలంలోని రేగులచెలక సర్పంచ్, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల కృష్ణకుమారి రమణయ్య(వెంకీ) గ్రామస్థులతో కలిశారు. హైదరాబాదులో జరిగిన ఒకకార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన డాక్టర్ ఉగ్రను కలిసిన బత్తుల రమణయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులో నివాసముంటున్న రేగులచెలక గ్రామస్థులతో కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఉగ్రనరసిం హారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి అధిష్టానం ప్రకటించినట్లు మండలానికి టిడిపి జనసేన బిజెపి నాయకులు తమ ప్రాంతానికి వచ్చి తనగెలుపు కోసం శ్రమించి భారీమెజారిటీ సాధించడానికి కృషిచేసి గెలిపిం చాలని చంద్రబాబునాయుడు పవన్ కల్యాణ్ నాయ కత్వంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడిప్రభుత్వం అధికారం లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: మరి కొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న దృష్ట్యా ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలని,అదేవిధంగా రాజకీయ పక్షాల నాయకులు కూడా అధికారులకు సహకరించాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంత రాయుడు తెలియజేశారు.ప్రతి మంగళవారం నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో భాగంగా రాజకీయ పక్షాలు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో ఎన్నికలు నోటిఫికేషన్ వస్తుందని త్వరితగతిన ఎన్నికలకు సంబంధించిన,ఓటరు జాబితాలకు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఐదు మండలాల తహసిల్దారులు,వివిధ రాజకీయ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడపై తల్లులకు అవగాహన



కొల్లూరు,మేజర్‌న్యూస్: అంగన్ వాడీ కేంద్రాలలో పిల్లలకు ఈసీసీఈ యాక్టివిటీస్ బొమ్మలతో,ఆటలతో చెప్పే విధానం గురించి తల్లిదండ్రులకు వివరించినట్లు అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి జి. విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం కొల్లూరు గ్రామంలోని ఎస్.సి ఏరియాలోని అంగన్ వాడీ కేంద్రం, బొద్దులూరుపాడు అంగన్ వాడీ కేంద్రంలోని తల్లులకు పోషణ పక్వాడ కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలకు పిల్లలను సమయానికి పంపించాలన్నారు.ఏసిడిపిఓ విజయరాణి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను కార్యకర్తలు అందిస్తున్నారని అన్నారు. పిల్లలలో ఆరు రకాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శనగా ఏర్పాటు చేసి కార్యకర్తల ద్వారా చేసి చూపించారు. కేంద్రాలలో వున్న ప్రీస్కూల్ వస్తువులను తల్లిదండ్రులకు వివరించారు.కార్యక్రమంలో సూపర్ వైజర్ విజయలక్ష్మి ,తల్లులు,అంగన్ వాడీ కార్యకర్తలు రత్నకుమారి, నాగరాజు కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలం







రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో సుపరిపాల కొనసాగుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం రేపల్లె మండలం పెనుమూడి పంచాయతీలో లబ్ధిదారులకు ఇల్లపట్టాలను అందజేశారు. ముందుగా పెనుమూడి ప్రధాన సెంటర్లో వైఎస్ఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం గ్రామ సర్పంచ్ దారం విజయ్ ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో పాల్గొని తరువాత అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఇళ్ల పట్టాలు అందజేస్తున్నామని రానివారికి రెండో విడత 130 మంది లబ్ధిదారులు ఉన్నారని వారికి కూడా పొలం చూసామని రానున్న కాలం టలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం అందిస్తామని తెలిపారు. 2007 సంవత్సరంలో భూమిని కొని ఇళ్ళపట్టాలకు ఏర్పాటు చేశామని అనివార్య కారణాలవల్ల తను అందుబాటులో లేకపోవడం వల్ల తర్వాత వచ్చిన ప్రభుత్వం వారు పట్టాలు ఇచ్చి నేటి వరకు కూడా స్థలం చూపించ పోవడం అంతేకాకుండా 28 మందికి వేరే గ్రామాల వారికి ఇక్కడ పట్టాలు కల్పించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరు జగనన్న ప్రభుత్వంలో ఏదో పథకం ద్వారా లబ్ధి పొందారని పేదవారి అభివృద్ధి కొరకు నిరంతర శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి ఆయన విజయానికి రేపల్లె అభ్యర్థి డాక్టర్ గణేష్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీ కోరారు. అనంతరం 350 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అభ్యర్థి చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, పార్టీ మండల కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల, మేడి కొండ సుధాకర్ చంద్రహాసన్, మండల పరిషత్ ఉపా ధ్యక్షులు లక్ష్మీ నెహ్రూ ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరా వు, నియోజకవర్గం సర్పంచుల ఫోరంఅధ్యక్షులు మం డలి అంజయ్య, గ్రామ సర్పంచ్ దారం విజయ్, తాసి ల్దార్ రవీంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీని వాస్ రెడ్డి, ఈఓపిఆర్డి కేఎస్ మల్లికార్జునరావు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇందిరా కాలనీలో ఐద్వా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనిగిరి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే బషీర, కే.లక్ష్మీ ప్రసన్నలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న మహిళల హక్కులు మాత్రం అమలు కావడం లేదని అన్నారు. రోజురోజుకి అత్యాచారాలు హత్యలు దాడులు మహిళలపై పెరిగిపోతుండడంతో రక్షణ కొరబడిందన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఏపీలో మద్యం ఏరులై పారటం వలన మహిళలపై దాడులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఎండమావిగా మిగిలి పోయిందని అన్నారు. గ్యాస్ ధరలను పెంచి స్వల్పంగా తగ్గించి మహిళలకు మేలు చేస్తున్నామని మోడీ గొప్పలు చెప్పున్నాడని విమర్శించారు. మహిళల సమస్యలు పరిష్కరించే పరిస్థితులు లేవని రాబోవు కాలంలో ఉద్యమాలు తీవ్రతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఐద్వా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శాంత కుమారి, రత్తమ్మ, మల్లేశ్వరి, ఎలీశమ్మ, వెంకటమ్మ, లాల్‌బి, ఎస్కే షమ్మీల, రవణమ్మ, బి.ఆదిలక్ష్మి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ఒక వజ్రాయుధం: ఆర్డీవో



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్నికలు విజ్ఞానం, ప్రజాస్వామ్యం ఎన్నికలు ఓటరు చైతన్యం అంశాలపై ఈ సమావేశం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 13వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు బాపట్లలోని ఎన్జీ హోమ్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం కావాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయంలో బాపట్ల ఆర్డిఓ గంధం రవీంద్ర కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదని ప్రజలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో బాపట్ల ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్ష , కార్యదర్శులు డాక్టర్ పి సి సాయి బాబు, కోట వెంకటేశ్వర రెడ్డి, బాపట్ల తహసిల్దార్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బొజ్జ శ్రీకాంత్, కర్లపాలెం తహసిల్దార్ బాబా, ఫరీద్ మస్తాన్, మాల్యాద్రి, రామకృష్ణ, కోటేశ్వరరావు, నూతలపాటి కోటేశ్వరావు, రవి, ఆట్ల బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: గత 13 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన ప్రాంతీయ పార్టీ, వ్యవస్థాపకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన తర్వాత అన్ని వర్గాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని కనిగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ కనిగిరి పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపి 14వ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా తొలుత వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి స్థానిక చెక్ పోస్ట్, గార్లపేట రూట్‌లో, చింతలపాలెంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దద్దాల, చింతలచెరువు, మాట్లాడుతూ దివంగత వైయస్సార్ ఆశయాలను కొనసాగించేందుకు ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆయన పేరిట పార్టీ స్థాపించి ఎన్నికల్లో చెప్పిన విధంగా నూటికి నూరు శాతం అమలుపరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపికి ప్రజలు బ్రహ్మాదరం పట్టి త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి తద్వారా తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యాలరావు, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి, దేవకి వెంకటేశ్వర్లు, దేవకి రాజీవ్ ,ఎస్ గోవర్ధన్ రెడ్డి, మూలే మాలకొండారెడ్డి, సూరసానిమోహన్ రెడ్డి, ఓకే రెడ్డి, బొర్రా రెడ్డి, కటికల వెంకటరత్నం, గొబ్బిళ్ళ శ్రీనివాసులు, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి మూలే గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ భాగాల చైర్మన్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గీతాంజలి ఆత్మహత్య పాపం తెలుగుదేశం జనసేన సోషల్ మీడియాది



రేపల్లె, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇళ్ల స్థలం వచ్చింది సంక్షేమ పథకాలు వచ్చినాయి అని ఆనందంతో చెప్పిన తెనాలి కి చెందిన గీతాంజలి ఆత్మహత్య ముమ్మాటికి తెలుగుదేశం జనసేన సోషల్ మీడియా దేనని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన వాక్ స్వాతంత్రాన్ని కూడా పొందుకోకుండా టిడిపి జనసేన సోషల్ మీడియా ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుందని ఎంపీ అన్నారు. ఒక మహిళను కూడా చూడకుండా సోషల్ మీడియా వేదికగా అసభ్య పదజాలంతో అసభ్యకర పోస్టులతో ఆమె మనోవేదనానికి గురిచేసి ఆత్మహత్యకు ప్రేరేపించాయని ప్రతి ఒక్కరూ ఆమె ఆత్మహత్యను ఖండించాల్సిందేనని ఇలాంటి వారిని ప్రభుత్వం ఉపేక్షించేది లేదని ఎంతటి వారినైనా చట్ట ప్రకారం చర్యలు తప్పవు అన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని ఆ కుటుంబానికి వైఎస్ఆర్ పార్టీ అండదండలు మెండుగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం జనసేన చేస్తున్న దురాగతాన్ని గమనించాలని ఒక నిండు ప్రాణాన్ని బలిగొని పసిపిల్లలను అనాథలను చేశారని ఈ వార్త వినగానే మనసు చలించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి కఠినమైన శిక్షలు పడాల్సిందేనని వారు ఎక్కడున్నా త్వరలోనే పోలీసులు పట్టుకొని చట్టం పని చట్టం చేసుకుంటుందని తెలిపారు.

# నారా లోకేష్‌ను కలిసిన ఎంఎం కొండయ్యా

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య కలుసుకున్నారు. ఉండవల్లిలోని నారా లోకేష్ నివాస గృహంలో మంగళ వారం ఎంఎం కొండయ్య నారాలోకేష్‌ను మర్యాద పూర్వకం గా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిన ఎంఎం కొండయ్యను అభినందించారు. నారా లోకేష్‌ను కల్సిన వారిలో నియోజకవర్గ నాయకులున్నారు.



## 17న జరిగే ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేయాలి: కందుల

పొదిలి, మేజర్ న్యూస్ : 17వ చిలకలూరిపేటలో జరిగే మిత్రపక్షాల బహిరంగ సభను విజయవంతం చేయాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే. నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పొదిలి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలతో కందుల మాట్లాడారు. ఈ బహిరంగ సభలో ముఖ్య అతిథు లుగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొంటారని చెప్పారు.ఈ బహిరంగ సభ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని కందుల నారాయణరెడ్డి కోరారు సమావేశంలో జిల్లా మండల పట్టణ టిడిపి జనసేన కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీకి అండగా ప్రజలు

### - ప్రజలు పక్షాన నిలబడేది జగనన్ననే

### - బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 13ఏళ్ళ వైకాపా రాజకీయ ప్రయాణంలో అడుగు అడుగున ప్రజలు నీరజనం ప్రజలు పలుకుతున్నారని మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. దర్శి



పార్టీ కార్యాలయంలో మంగళవారం వైకాపా పార్టీ ఆవిర్భావ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న అధికారం చేపట్టిన్నప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలు సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా వైకాపా పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంకు ముందుగా వైకాపా జండాను ఎగురవేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేస్‌లో శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ కళాశాలలో శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ 2024 బ్యాచ్లలో బీటెక్ సివిలు, మెకానికల్, ఈఈఈ ఆటోమొబైల్, ఎంబీఏ విభాగం నందు ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈనెల 13న పేస్ కళాశాల ఆవరణలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించబడతాయని కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని 2024 బ్యాచ్ బీటెక్ స్టూడెంట్స్, ఎంబీఏ స్టూడెంట్స్ సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు. కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అకేష్ మాట్లాడుతూ ఈ ప్రాంగణ ఎంపికలకు హాజరు అయ్యే స్టూడెంట్స్ రెజ్యూమే, సర్టిఫికెట్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ జిరాక్స్ తీసుకొని క్యాంపస్ ఇంటర్వ్యూకి హాజరుకావాలని తెలియజేశారు.

# అభివృద్ధి కావాలి అంటే మళ్ళీ తెలుగుదేశం రావాలి





మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నంగి గ్రామంలో మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంజరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి.ఎన్.విజయకుమార్ వెళ్లి టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకువివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా బి.ఎన్.విజయ్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో చేసిన అరాచక పాలనపై ప్రజలు విసుకెత్తిపోయున్నారని, జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు దిగిపోతాడని ఆశగా ఎదురు చూస్తున్నారని, తొందరగా వదిలించుకుందామని ఒక నిర్ణయానికి వచ్చారని తెలిపారు. ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు విపరీతముగా పెంచి, పేద ప్రజలకు అన్యాయం చేశారని, కరెంటు చార్జీలు విపరీతంగా పెంచారని, ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచారని, ప్రజల్ని నానా ఇబ్బందులు పెట్టారని విజయ్ కుమార్ ఎదుట ప్రజలు ఆవేదన వెలబుచ్చారు. దానిపై బి.ఎన్.విజయ్ కుమార్ స్పందిస్తూ వైయస్సార్సీపి ప్రభుత్వం చిత్తు,చిత్తుగా ఓడిపోయేది ఖాయం.మన తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రంలో అఖండ మెజార్టీతో వచ్చేది ఖాయం. మన ప్రభుత్వం రాగానే అన్నిటినీ నియంత్రణలోకి తీసుకొచ్చి ప్రజలందరికీ మేలు చేసే విధంగాఉంటుందని హామీ ఇచ్చారు. జయంత్ బాబు మాట్లాడుతూ రేపు జరగబోయే ఎలక్షన్లలో వచ్చేది మన తెలుగుదేశం పార్టీఅని, ప్రజలందరి బ్రతుకుల్లో వెలుగులు వెదజల్లుతాయని, మంచి రోజులు వస్తున్నాయని, అందరూ మంచి మనసుతో పార్టీలకు అతీతంగా గ్రామాలలో పనిచేసి సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి.ఎన్.విజయకుమార్‌ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఇక్కడ అత్యధిక మెజార్టీతో గెలిపించి, రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఆడక స్వాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు నారి పెద్ది అనిల్, బోడపాటి గోపి, అన్నబతిన శ్రీనివాసరావు, రావిపాటి రమేష్, రావిపాటి శ్రీను, బోడపాటి సుబ్బారావు, తన్నీరు శ్రీను, తేళ్ల రూపస్ పాల్, పొద కొండయ్య, చేవుతురి శ్రీను, సురేష్, అన్నబత్తిన శివ, రామకృష్ణ, మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వడ్డెంపూడి శ్రీనివాసరావు, బోడపాటి వీరాంజి, వేణు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో పసుపుజెండా రెపరెపలు

**- ప్రజాశీస్సులతో దూసుకుపోతున్న ఇంటూరి నాగేశ్వరరావు**

**- ఇంటింటి ప్రచారంలో తోడుగా నిలుస్తున్న యువకులు, మహిళలు**



కందుకూరు,మేజర్‌న్యూస్: ఇంటింటి ప్రచారంలో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు స్పీడ్ గా దూసుకెళు తున్నారు. ప్రధానంగా కందుకూరు పట్టణం లోని అన్ని వార్డులను ఇప్పటికే రెండుసార్లు చుట్టేసిన ఆయన, భవిష్యత్తుకు గ్యారెంటీ, శంఖారావం కార్యక్రమాల పేరుతో మూడోసారి ప్రజలను కలుసుకుంటున్నారు. ప్రతి ఇంటి సభ్యులను కచ్చితంగా పలకరిస్తూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలను, వైఫల్యాలను విడమర్చి చెబుతున్నారు. అదే సందర్భంలో స్థానికుల సమస్యలు తెలుసుకోవడానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. మరోవైపు ఈసారి ఏర్పడబోయే తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం ఏయే కార్యక్రమాలు చేపడతామో వివరిస్తూ కరపత్రాలను చేతిలో పెడుతున్నారు. నాగేశ్వరరావు ప్రచారం ఇలా ఆకట్టుకునేలా సాగుతూ ఉండటంతో, ప్రజల్లో కూడా ఆయన నాయకత్వంపై ఆసక్తి వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ స్థానికులు చెబుతున్న సమస్యలపై భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కందుకూరును మళ్లీ ప్రకాశం జిల్లాలో కలుపుతామని గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ స్థానికుల అభిమానాన్ని పొందుతున్నారు. మరోవైపు స్థానికులు లేవనెత్తుతున్న ప్రతి ప్రశ్నకు ఇదిగో పరిష్కారం అంటూ నాగేశ్వరరావు ఇస్తున్న హామీల పట్ల పట్టణవాసులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో మహిళలు, యువకులు, వివిధ వర్గాల వారితో పాటు ఉద్యోగులు కూడా నాగేశ్వరరావుకు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తుండటం విశేషం. పట్టణంలోని 30 వ వార్డు కృష్ణ బలిజ సంఘం, లంబాడి డొంక ప్రాంతాల్లో శంఖారావం కార్యక్రమాన్ని నాగేశ్వరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు నాయకులు పసుపులేటి రమణయ్య, పసుపులేటి నరేష్, భోగిశెట్టి మోహన్రావు, చిలకపాటి మధుబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మీ భవిష్యత్తుకు మాది గ్యారెంటీ... ఒక్కసారి అవకాశం ఇవ్వండి



కందుకూరు, మేజర్‌న్యూస్: మీ భవిష్యత్తుకు మాది గ్యారెంటీ... ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ఆశీర్వదించిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకునే వ్యక్తిత్వం ఇంటూరి నాగేశ్వరరావుది అని రాబోయే ఎన్నికల్లో ఆయనకు ఒక అవకాశం ఇవ్వాలని నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య అభ్యర్థించారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 12వ వార్డు పోతురాజుమిట్ట, ఎర్రగుంటపాలెం, ఇస్లాంపేట ప్రాంతాల్లో ఆమె మంగళవారం సాయంత్రం మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు నుంచి పోటీ చేయబోయే నాగేశ్వరరావుకు మద్దతు పలకాలని కోరుతూ స్థానిక సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులో మహిళలు తమ బాధలను సౌజన్య తో చెప్పుకున్నారు. ఆసరా, చేయూత తదితర పథకాలకు సంబంధించి జగన్మోహన్ రెడ్డి బటన్లు నొక్కుతున్నారే కానీ తమ ఖాతాల్లో నగదు జమ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు బిల్లులు, బతుకుతెరువు కోసం తిప్పుకునే నాలుగు చక్రాల వాహనాలను సాకుగా చూపి ప్రభుత్వ పథకాలు నిలిపి వేస్తున్నారని వాపోయారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నారన్న కారణంతో అనేకమందికి పింఛన్లు కూడా తొలగించారని చెప్పారు. ఇంకా వార్డులో సైడ్ కాలవలు, పారిశుధ్యం తదితర సమస్యల గురించి వివరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మంగపాటి శ్రీనివాసరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ వార్డు మహిళలు పట్టణ కమిటీ మహిళా నాయకులు, కోటపూరి శ్రీనివాసులు, చెమిడిగుంట రాజశేఖర్, తన్నీరు రాజశేఖర్, సయ్యద్ బాబు, సయ్యద్ వలి బాషా, నక్క భాస్కర్, కోరుకుంట్ల విష్ణువర్ధన్, మేడికొండ రంగారావు, మస్తాన్, షేక్ సలాం, షేక్ మునీర్, షేక్ నాయబ్, షేక్ సలీం, మోసంగి ప్రసాద్ రుద్రబోయిన బొంగు రాజు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# పేదల పార్టీ 'వైఎస్ఆర్'





ఒంగోలు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి ఈ స్థాయిలో ఉన్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రభుత్వం రాగానే సంక్షేమ పథకాలు అందించటంతో ఈరోజు మనమందరం గర్వంగా ఫీల్ అవుతున్నామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వచ్చే ఎన్నికల్లో 175కు 175 అసెంబ్లీ స్థానాలు 25 ఎంపీ స్థానాలు గెలవాలన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో వైసిపి జెండా ఎగరాలని పిలుపునిచ్చారు.

## తండ్రి అడుగుజాడల్లోనే జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన

## మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

## 14వ వైసీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని, ఇచ్చిన మాట ప్రకారం 25వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత వసన్నాకి దక్కుతుందన్నారు.

నగర ప్రజలకు ప్రతిరోజు మంచి నీటి పథకాన్ని ముఖ్యమంత్రి చేత ప్రారంభించారని. రాజుగారు ఆధునికరణ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత వాసన్న కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హుడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి, మహిళా జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి గోలి తిరుపతిరావు, గంట రామా నాయుడు, మహిళ నగర అధ్యక్షురాలు సువర్ణ, ఏపిసిపిడిసీఎల్ డైరెక్టర్ జిల్లెలముడి రమాదేవి, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ : మంత్రి ఆదిమూలపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పేదరికంతో ప్రజలు తమ అనారోగ్యమును చూపించుకునేందుకు స్తోమత లేక ప్రజలు పడే అవస్థలు చూసి ప్రజలను ఆదుకోవాలని ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగం పడిందని రాష్ట్ర పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం సింగ రాయకొండ మంత్రి కార్యాలయంలో జరుగుమల్లి మండలంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మంత్రిచే ఈ కార్యక్రమం చేపట్టినట్టు మండల కన్వీనర్ పేర్కొన్నారు. అయితే జరుగుమల్లిలో ఒకరు తూమాడు గ్రామంలో మరొకరికి ఎడ్లూరుపాడు గ్రామంలో మరొకరికి కే.బిట్రగుంట గ్రామంలో మరొకరికి అనారోగ్యంతో వైద్యశాలకు వెళ్లి చూపించుకుని వచ్చిన రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైనట్టు మండల వైసీపీ కన్వీనర్ తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ మన మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్‌బాబు వచ్చిన తరువాత మన మండలంలో ఎంతోమంది అనారోగ్యంతో ఉంటూ చూపించుకుని వచ్చిన ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసిన ఘనత ఇటువంటి కార్యక్రమం నేనున్నానంటూ చేపట్టేందుకు ముందుకు వచ్చిన మన మంత్రి కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వకర్త ఆదిమూలపు సురేష్ బాబును ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ముఖ్య మంత్రి ఇటువంటి మంత్రివర్యులు మన కొండేపిలో ఆది మురపు సురేష్ బాబును రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే మళ్లీ మంత్రి పదవులు పొంది కొండేపి నియోజకవర్గానికి ఆదర్శకంగా తీర్చిదిద్దేందుకు అది ఒక మన మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు తప్ప ఎవరి వల్ల కాదంటూ ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మనమంతా ప్రయాణం గమ్యం ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించి వైసిపి అధికారం మళ్లీ వచ్చే విధంగా కృషి చేసిన బాధ్యత మన అందరిపై ఉందని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల సేవ చేయడం కోసం మన బాధ్యత మనకు పదవులు కాదు ముఖ్యం చేసే పని సక్రమంగా చేశామా లేదా ప్రజలకు ఎంతవరకు పూర్తి చేశాము. చేసే పనిలో ప్రజలకు నమ్మకం కలిగిందా లేదా ప్రజలకు నమ్మకం ఉంటే చాలు మళ్ళీ మన ఓట్లు ఫ్యాన్ గుర్తుకు భారీగా ప్రజలే వేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కే ప్రశాంత్ రెడ్డి, ధర్మాలు సర్పంచ్ కె.పున్నారావు పాల్గొన్నారు.

## జాతీయ తెలుగు సదస్సుకు అంకమ్మరావుకు ఆహ్వానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాకవి కుసుమ ధర్మన్న 125వ జయంతోత్సవాల సందర్భంగా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, కుసుమ ధర్మన్న కళాపీఠం సంయుక్త నిర్వహణలో ఈనెల 16వ తేదీన రాజమహేంద్రవరం 'ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం' సెమినార్ హాల్లో జరిగే జాతీయ తెలుగు సదస్సుకు రిసోర్స్ పర్సన్(సమన్వయ కర్త)గా, పత్రసమర్పణ చేసేందుకు సదస్సు నిర్వాహకులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, డా. రాధా కుసుమల నుంచి తనకు ఆహ్వానం అందిందని కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు, ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య అధ్యక్షుడు ,ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ నూనె అంకమ్మరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనంతోపాటు కుసుమ ధర్మన్న పేరిట ప్రముఖులకు పురస్కారాల ప్రదానోత్సవం జరుగుతుందని ఈసదస్సుకు నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మ రాజు ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి, మద్రాసు యూనివర్సిటీ తెలుగు శాఖాధిపతి ఆచార్య విస్తాలి శంకరరావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగుశాఖ సహాయ ఆచార్య డా. బూసి వెంకటస్వామి, సభాధ్యక్షులుగా ఆచార్య డి. జ్యోతిర్మయిలు పాల్గొంటారని తెలిపారు.

## విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచటం మన విధి

**రీజినల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వర్‌రెడ్డి**



ఒంగోలు,మేజర్‌న్యూస్: విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యాలను మెరుగు పరిచి అన్ని అంశాలలో సమర్థులుగా తీర్చిదిద్దటం, ప్రభుత్వం అందించిన ట్యాబులను ఐఎఫ్‌పి ప్యానెల్ వంటి వినూత్న పరికరాలను ఉపయోగించి మెరుగుపరచడం ఉపాధ్యాయులుగా మన విధి అని రీజినల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఒంగోలులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి స్టాఫ్‌కు సూచనలు ఇచ్చారు. ఐఎఫ్‌పి ప్యానెల్ వినియోగం, బై జ్యూస్ ట్యాబ్ వినియోగం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టోఫెల్ శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఏప్రిల్ నెలలో జరిగే టోఫెల్ పరీక్షలకు విద్యార్థులు సిద్ధం చేయాలనితెలిపారు. ప్రతి తరగతి గదిలో విద్యార్థులను ఇంగ్లీష్ రెగ్యులర్ గా చదివించడం, యాక్టివిటీస్ చేయించడం ద్వారా విద్యార్థులలో ఇంగ్లీష్ మాట్లాడే శక్తి పెంపొందుతుందని, అందుకై కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడితో పాటు ఎంఈఓ కిషోర్ బాబు, హెచ్‌ఎం కృష్ణ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం



దొనకొండ, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భవించి 13 సంవత్సరాల ముగించుకొని 14వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద మధ్యతరగ ప్రజలకు అండగా ఉన్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి, మండలం ఇన్చార్జి కాపా రమణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, పోలయ్య, అజయ్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు మేలు

## మా నాన్నను గెలిపించండి.. అభివృద్ధి చేస్తారు

## మాజీ ఎమ్మెల్యే కందుల తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి



పొదిలి, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి అన్నారు. మంగళవారం 16వ వార్డులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి ఆధ్వర్యంలో, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందుల నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్‌రెడ్డికి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది, హారతులు పట్టారు. తులుత కందుల విగ్నేష్ రెడ్డికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడిపూడి భాస్కర్ పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్‌లు కాటూరి చినబాబు, స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్, గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మహిళా, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ నాయకులు మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం, మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి, పంచాయతీ జిలానీ, ముల్లా బుచ్చి బాబు, ముల్లా రబ్బానీ, దివ్వేల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా, డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామకృష్ణ పరమహంస జన్మతిధి వేడుకలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో రామకృష్ణ పరమహంస 189 వ జన్మతిధి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం మంగళహారతి ,సుప్రభాతం ,విష్ణుసహస్రనామ స్తోత్రం ,గులాబీ చామంతి పూలతో అష్టోత్తర శతనామ పూజ ,రామకృష్ణ జీవితం-సందేశము ,హెూమం,నైవేద్యం, మంత్రం పుష్పం ,కూచిపూడి నృత్యం, కోలాటం ,600 మందికి అన్నప్రసాదం కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు ,కాటూరి వెంకటేశ్వరరావు ,పెనుమెత్స బాపిరాజు ,పార్వతమ్మ ,వి ఆర్ కె.శర్మ ,నీలకంఠం ,కాకర్లమూడి రమన రాజు ,జిడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో పోలీస్ వారి ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ



కొల్లూరు,మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజల స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకోవడానికి సూచనగా మంగళవారం మండల కేంద్ర మైన ఎన్నికల్లోని అన్ని పురవీధుల గుండా బిఎస్ఎఫ్, లోకల్ పోలీసు వారు ఫ్లాగ్ మార్చి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కొల్లూరు ఎస్సై రవీందర్ రెడ్డి, వేమూరు ఎస్సై రాజశేఖర్ ,కొల్లూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

**- ఎంపీడీవో రామచంద్రరావు**



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరం అని ఎంపీడీవో సిహెచ్. రామచంద్ర రావు అన్నారు. మంగళవారం మరపుగుంట్ల సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అందరి ఆరోగ్యమే జగనన్న లక్ష్యం అన్నారు. పిహెచ్సి డాక్టర్ హైమావతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాల య సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో పోలీసు కవాతు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ రోజు ట్రైనిగ్ డీఎస్పీ విద్య శ్రీ , బాపట్ల రూరల్ సీఐ హజరత్ బాబు, ఎస్ఐ కర్లపాలెం జనార్ధన్ , బి ఎస్ యఫ్ ఫోర్సు , పోలీస్ సిబ్బందితో నల్లమోతు వారిపాలెం, పాతనందాయ పాలెం , కొత్తనందాయపాలెం, ఏట్ర వారిపాలెం, కర్లపాలెం గ్రామాలులో పోలీస్ కవాతు నిర్వహించారు.

# తెనాలి నుంచి రేపల్లె రెండో లైనుకు వినతిపత్రం అందజేశాం





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా తెనాలి నుంచి రేపల్లెకు రెండో లైను ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రి కి వినతిపత్రం అందజేసినట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు.మంగళవారం రేపల్లె రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైల్వే వ్యవస్థను ప్రక్షాళన చేసే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అనేక అభివృద్ధి పనులను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. దేశ రైల్వే లైన్ ఆధునిక టెక్నాలజీతో అనుసంధానం చేస్తూ ప్రయాణికులకు వేగవంతమైన రైలు సర్వీసులను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందన్నారు.ఈ ప్రాంతంలో లభించే ఉత్పత్తులు, మహిళలు తయారుచేసే వివిధ వస్తువులు ఖాదీ ఉత్పత్తులను రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పెట్టి విక్రయించడం ద్వారా ఈ ప్రాంత మహిళల ఆదాయాన్ని పెంచ వచ్చని తెలిపారు.రేపల్లె రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు నిమిత్తం 25 కోట్ల రూపాయల నిధులతో వివిధ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు .ప్రస్తుతం తెనాలి రేపల్లె మధ్య సింగిల్ లైన్ ఉందని దానిని డబుల్ లైన్ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరామని చెప్పారు.గతంలో మచిలీపట్నం, రేపల్లె, నిజాంపట్నం, బాపట్ల నూతన రైల్వే లైను నిర్మాణం కొరకు సర్వేలు చేయటం కూడా జరిగిందని వివరించారు. నూతన రైల్వే లైట్ కొరకు మరోసారి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించినట్లు చెప్పారు.ఈ ప్రాంతం నుంచి తిరుపతి లాంటి మరికొన్ని ప్రాంతాలకు నూతన సర్వీసులను ఏర్పాటు చేసినట్లయితే ఎగుమతులు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు.ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతలు చెయ్యటం ఈ ప్రాంత రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి స్టాల్స్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పట్టణంలో న్యాయవాదులు బైక్ ర్యాలీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని కోరుతూ రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 61 రోజులు చేరుకున్నాయి. అయితే న్యాయవాదులు ఈ చట్టం వల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు తెలియజేయాలని పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిందని తద్వారా ఎందరో రైతులు ఆర్థిక రాజకీయ బలం లేని వారు భూమిని కోల్పోయే పరిస్థితి ఉంటుందని తద్వారా అమాయకులు పెత్తందారుల చేతిలో మోసపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సమస్య యొక్క నష్టాన్ని గుర్తించి చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ర్యాలీకి మద్దతు తెలిపిన సిపిఎం పార్టీ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలే ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆర్థిక రాజకీ య బలం ఉన్న వారికే ఈ చట్టం ఉపయోగ పడుతుందని సామాన్యులకు ఈ చట్టం ద్వారా అన్యాయం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు విద్యాబోధన కల్పించాలి

**- సీడీపీవో కే.మల్లేశ్వరి**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంకు టంగు టూరు ప్రాజెక్ట్ అధికారి కే.మల్లేశ్వరి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఆ కేంద్రంలో సిడిపిఓ అకస్మాత్తుగా వెళ్లడంతో కంగారుతో కార్యకర్తలు ఆయాలకు చెమటలు పడ్డాయి సిడిపిఓ మా కేంద్రముకు రావడంతో ఏం దెబ్బ అంటూ కార్యకర్తల యాలు అవాక య్యారు. అయితే తొలుత పౌష్టికాల సం బంధించింది రిజిస్టర్ రికార్డులను క్షుణ్ణం గా పరిశీలించారు. పిల్లల హాజరు పట్టిక ను పరిశీలించగా 9 మంది పిల్లలు హాజ రులు నమోదు చేసినట్టు ఆమె తెలి పారు. అయితే ఈ కేంద్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే పుస్తకాలు ద్వారా విద్యా బోధన కల్పించడం లేదని పలకల ద్వారా పిల్లలకు విద్య అందిస్తున్నారని సిడిపిఓ వెల్లడించారు. అయితే అది సరైన పద్ధతి కాదు కాదంటూ ప్రభుత్వం ఇచ్చిన పార్టీ పుస్తకాలతో పిల్లలకు విద్యాబోధన కల్పించాలని కార్యకర్తలకు ఆయాలకు నచ్చ చెప్పినట్టు సిడిపిఓ తెలిపారు. మళ్ళీ ఇటువంటి పునరావతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలు సల హాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రాష్ట్ర అభివృద్ధి: తాడికొండ వెంకటేశ్వరరావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం భట్టిప్రోలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తాడికొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వంలో గాని,వైఎస్ ఆర్సిపి ప్రభుత్వంలో గాని ఎలాంటి అభివృద్ధి, సంక్షేమం జరగలేదని ఆయన మండి పడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని ఇందిరమ్మ ఇల్లు కానీ డ్వాక్రా రుణాలు కాని, ఆరోగ్యశ్రీ గాని,రైతు మిత్ర బృందాలు గానీ,పేద, బడుగు,బలహీన వర్గాలకు కానీ కార్మిక, కర్షకులు కానీ అనేక పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పంది వారికి న్యాయం జరిగిందని ఆయన అన్నారు.సహజ సంపద అయినటువంటి ఇసుకను,మట్టిని ఈ ప్రభుత్వం ఏ విధంగా దోచుకుని చిన్నారి మనందరం చూసామని ఆయన పేర్కొన్నారు. కార్మికులు కర్షకులు భవన నిర్మాణ కార్మికులకు ఇలాంటి ఉపాధి లేకుండా చాలా ఇబ్బందులు పడటం కూడా ఈ ప్రభుత్వంలో జరిగిందని తాడికొండ మండిపడ్డారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజ్ఞత కలిగిన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా ఉంటే దేశం ప్రగతి పదంలోనే పయనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపట్నం ఏడుకొండలు,గౌస్ బేగ్,దేవరకొండ అంబేద్కర్,చుండూరు రామారావు,పెదపూడి ప్రభాకర్,బేతాళ వీరయ్య,తాడిపర్తి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# షరత్తులు లేని పొత్తు లొంగుబాటుతో సమానం: శివ భాగ్యరావు కటికల



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అంబేద్కర్ భవన్ నందు ఆల్ తెలుగు ప్రజా పార్టీ అధ్యక్షుడు కటికల శివ భాగ్యరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ యునైటెడ్ ఫ్రంట్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కుటుంబ పార్టీలు ఆదిపత్యం కోసం పోరాడుతున్నాయి. టిడిపి పార్టీ బిజెపి పార్టీతో ఎటువంటి షరతులు లేని పొత్తు పెట్టుకోండి. అంటే అది లొంగుబాటే గాని పొత్తు కాదు అని అన్నారు.మాజీ సిబిఐ అధికారి ప్రస్తుత జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని దాని లక్షణాలు ఈ విధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలలో ప్రజల భాగస్వామ్యం లేకపోవ డం. పంచాయతీ ప్రెసిడెంట్ లు నిర్ణయాలు తీసుకుని పరిస్థితి లేకపోవడం. వాలంటీర్లు చెప్పిన దానిపై ప్రభుత్వ నిర్ణయాలు ఉండటం. ఫేక్ న్యూస్ పెట్టి ప్రజలను మభ్యపెడుతూ అయో మయ పరిస్థితిలో తీసుకెళ్లటం. ప్రజలు సొంత నిర్ణయాలు తీసుకుని లేనివి ధంగా సమాచారాన్ని పంపటం. యువతరం రాజకీయాల్లో లేకపోవడం. రెండు తరాల నుండి చేస్తున్నటువంటి వారే మళ్లీ పోటీ చేస్తూ ఉండటం. మహిళ లకు ప్రాధాన్యత లేకపోవడం. మహిళ లకు ఆర్థిక స్వాలంబన లేకపోవడం వారిపై అఘాయిత్యాలు జరగటం వలన, ప్రకృతి విధ్వంసం ఇసుక మట్టి కొండలు వంటి సహజం వనరులను ప్రభుత్వ నాయకులు అవినీతి అక్రమ ంగా తరలించటం. రెండు కుటుంబాలు నాలుగు పార్టీలతో రాజకీయ వ్యవస్థ మొత్తం వారి చుట్టే తిరగటం వల్ల అక్రమ అవినీతి రాజకీయాలు నేటి కాలంలో జరుగుతున్నాయి వెల్లడిం చారు. ఈ సమావేశంలో నేషనల్ లిబరేషన్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, రిపబ్లిక్ పార్టీ అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు ఆయా పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు కేంద్రాలు సిద్ధం

చీరాల, మేజర్ న్యూస్: పది పరీక్షలకు నిర్వహించేందుకు మండల పరిధిలో కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని ఎంఈవో మల్లెల సుబ్రమణ్ణేశ్వరరావు అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రాల లో మంగళవారం విలేకర్లకు ఎంఈవో సుబ్రమణ్ణేశ్వరరావు వివరాలు వెల్లడించారు. మార్చి 18వ తేది నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్ష లకు మొత్తం 11 సెంటర్లు సిద్ధం చేశామని, 2068మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సంబంధించి 128మంది ఎస్జిటి ఉపాధ్యాయులను, పీఈటీలను, ఇన్విజిలేటర్లుగా డీవోని నియమించినట్లు తెలిపారు. విద్యార్థులందరూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అన్ని వసతులు పరీక్షా కేంద్రాలలో కల్పించాలని ఎంఈవో సుబ్రమణ్ణేశ్వరరావు అన్నారు.



# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

చీరాల రూరల్, మేజర్న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి నియోజకవర్గ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి మంగళవారం వైసీపీ నాయకులు పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ నియోజక వర్గ ఇంచార్జి కరణం వెంకటేష్భాబు సూచనల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించామని అన్నారు. అనంతరం ఏరియా హాస్పటల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్బాబు, బొడ్డు సుబ్బారావు, మల్లి వైష్ణవి, శిఖా సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, పల్లపోలు శ్రీనివాసరావు, అందే కృష్ణ, ఆవుల అశోక్, చిలుకోటి శ్రీనివాసరావు, కోలా శివ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్యసురక్ష ప్రజలకు వరం

సీ.ఎస్.పురం, మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రజలకు అందుబాటులో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ప్రజలకువరం అని మండల జెసియస్ కన్వీనర్, ఎంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ బొట్లా చిరంజీవి, పలువురు అన్నారు. మంగళవారం మండలంలోని బోయమడుగుల సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారులు పలువురికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉన్నతవైద్యం కోసం సిఫారసు చేశారు. అనంతరం పలువురికి ఉచితంగా మందులు పంపిణీచేసి తదుపరి మాట్లాడుతూ రాష్ట్రప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని అనుభవజ్ఞులై వైద్యబృందాన్ని గ్రామాలకు రప్పించి వైద్యసేవలు అందిస్తున్నట్లు అదేవిధంగా ప్రతిఒక్కరు శక్తివంతమైన పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు ఉపయోగించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి తిరుపతిరెడ్డి, బొట్లా చిరంజీవి, వైద్యాధికారులు డాక్టర్ హెూమద్యుతి, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీహర్ష, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

బల్లికురవ, మేజర్న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర శస్త్ర చికిత్స అవసరమైన వారికి బల్లికురవ మండలానికి చెందిన ఇద్దరుకు అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి వారి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.78వేలు మంజూరు ధ్రువపత్రములను బల్లికురవ మండలం వైసిపి కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర్ రావు చేతులు మేదగా మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి ఇంత భారీ మొత్తంలో అనారోగ్య, ప్రమాదాల బారిన పడివారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద డబ్బులను పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. అద్దంకి ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి సిఎం నిధులు మంజూరు చేయించడం గర్వకారణమన్నారు. పేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిసలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, మంచాల శ్రీనివాస రెడ్డి, మద్దినేని అశోక్ తదితరులు ఉన్నారు.



# వైయస్సార్ చేయూతతో అక్క చెల్లెమ్మలు ఆర్థికాభివృద్ధి

## - గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్న్యూస్: ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా పథకం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో దోహదపడు తుందని గిద్దలూరు వైసీపీ సమన్వ యకర్త కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం గిద్దలూరు మార్కెట్ యార్డు ఆవరణలో గిద్దలూరు రూరల్, అర్బన్, రాచర్ల, కోమరోలు మండలాల మహిళలకు ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల్లో కేపీ నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం వలన మహిళ సాధికారత మరింత మెరుగుపడి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ, జగన్నన తోడు పథకాలతో మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దిన ఘనత మన ముఖ్యమంత్రిదే అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేనప్పటికి ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ చేయూత 4వ విడత మొత్తాన్ని మహిళా అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అన్ని నామినేషన్ పోస్టుల్లో 50 శాతం మహిళలకు కేటాయించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. గిద్దలూరు రూరల్, అర్బన్, కొమరోలు, రాచర్ల సెర్ప్, మెప్మా ద్వారా మంజూరైనా వైస్సార్ చేయూత చెక్కులను పంపిణీ చేశారు. గత ప్రభుత్వం ఋణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. మహిళలు వేలాదిగా తరలి వచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి,కేపీ నాగార్జున రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, నగర పంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



# 14న రాష్ట్ర వ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి

## - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ పిలుపు

మార్కాపురం, మేజర్న్యూస్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక చర్యలను ఖండిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతు ఉద్యమాలకు సంఘీభావంగా ఈ నెల 14వ తేదీ కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల సమన్వయ కమిటీల ఆధ్వ ర్యంలో ఈ నెల 14వ తేదీ జరుగు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పూలసుబ్బయ్య శాంతి సంఘ భవన్లో జరిగిన నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగం పైన కార్మిక వర్గం పైన ఏకపక్ష దాడులు నిర్వహిస్తుందని ఇచ్చిన హామీలు అమలు జరపటానికి కూడా పోరాటాలు చేయవలసిన దుస్థితి నెలకొన్నదని గత రెండు మూడు సంవత్సరాలుగా రైతాంగ ఉద్యమాలు కార్మిక ఉద్యమాలు అనగా తొక్కటానికి ప్రయత్నం చేస్తుంది తప్ప వారిని చర్చలకు పిలిచి ఇచ్చిన హామీలు అమలుకు సమయం అడగటం కానీ వాటిలో ఇబ్బందులు ఏమైన ఉంటే వాటిని సర్దుబాటు చేయడం కానీ చేయక పోలీసు దాడులతో ఉద్యమాలు అణిచివేస్తుందని విమర్శించారు. రైతాంగ ఉద్యమాలు పోలీసుల ప్రతిఘటన నిర్వహిస్తూనే శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ విధానం ఉద్యమకారులను రెచ్చగొట్టే విధంగా ఉందని రవీంద్రనాథ్ అన్నారు. ఈ ఉద్యమానికి సంఘీభావంగా మార్చి 14వ తేదీ ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమంలో ఢిల్లీ పరిసర ప్రాంతాల రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో హాజరవుతారని ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా ఢిల్లీ ఉద్యమానికి సంఘీభావంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల సమన్వయ కమిటీలు నిర్ణయించాయని ఆయన అన్నారు. ఈ సమావేశానికి సీనియర్ ఏఐటియుసి నాయకులు అందే నాసరయ్య అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, ఎస్.కె కాసింలు పాల్గొన్నారు.




# సొంతగూటికి చేరిన వైసీపీ కార్యకర్తలు

సీ.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ ఎగువపల్లె గ్రామానికి చెందిన పలువురు ఇటీవల తెలుగుదేశం చేరినవారిలో కొందరు తిరిగి సర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. మంగళవారం కనిగిరి వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సమక్షంలో వైసీపీలో చేరినవారికి కండువాలువేసి రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపులక్ష్యంగా పనిచేయాలని ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు ఉంటున్నదని సమన్వ యంతో వైసీపీని గెలిపించాలని అన్నారు. వైసిపిలో చేరినవారిలో యం.కొండల రావు, ఆదిశేషగిరి, ఆర్.హరికృష్ణ, యం.నాగార్జునతదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, సంగిశెట్టి వాసు, బోయిన లక్ష్మయ్య, షేక్ ఖాజా, రామిశెట్టి బాబు, పి.వెంకటేశ్వర్లు, తోట రమేష్, పెద్దన్న, పార్థు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

పెద్దారవీడు, మేజర్న్యూస్: జీవితమంటే కలలను నిజం చేసుకోవడమేనని మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, సుంకేసుల సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకే సుల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వీడ్కోలు సభ ప్రధానోపాధ్యా యులు పి.కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ జీవితాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవడం విద్యార్థుల చేతు ల్లోనే ఉందన్నారు. జీవితానికి దశ, దిశ నిర్దేశించేది చదువు ఒక్కటే మార్గం అని, చదువుతోపాటు క్రీడలలోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు.క్రీడలలో గెలుపు ఓటమి లాగే జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదురవుతాయని పేర్కొన్నారు. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్న నాడే జీవితంలో విజయం సాధిస్తామన్నారు.ప్రతి విద్యార్థి మంచి మార్కులు తెచ్చుకొని గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు అట్టలు, పరీక్షకు సంబంధించిన సామాగ్రి సర్పంచ్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు, చైర్మన్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థుల పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ దుగ్గి చిన్ననారారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరిస్తాం



చీరాల(చినగంజాం), మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ధృష్టికి ఆక్వా రైతుల సమస్యలను తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. ఆక్వా రైతుల ఆహ్వానం మేరకు మంగళవారం ఎంఎం కొండయ్య యువనేత గౌరీ అమర్నాథ్తో కలిసి చినగంజాంలోని ఆక్వా రైతులను కలుసుకున్నారు. ఈ సందర్భం గా రైతులు ఆక్వా దిగుబడికి గిట్టుబాటు ధర లేదని, విద్యుత్ సబ్సిడీని పునఃరుద్ధ రించాలని, ఫీడ్కి వాడే ముడి సరుకుల ధరలను నియంత్రించాలని, తద్వారా ఫీడ్ తక్కువ ధరలకు రైతులకు అందించాలని, ఆక్వా దిగుబడికి అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి, అధునాతన యంత్రాలతో ఆక్వా ఫీడ్ మిల్లులు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతు ప్రయోజనాలే ధ్యేయంగా చంద్రబాబునాయుడు కృషి చేస్తారని ఎంఎం కొండయ్య అన్నారు.

## ఓటింగ్ విధానంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### - ఎంఇఓ కొండారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు వినియోగించుకోవడం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎంఇఓ, ఎన్నికల సెక్టార్ అధికారి ఆర్.కొండారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏ.కొత్తపల్లి, అంబవరం, రేగులచెలక, చెన్నపునాయునిపల్లె, అయ్యలూరివారిపల్లె గ్రామాలలో ఓటర్లకు ఓటువేసే విధానంపై అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఓటువేసే విధానం వివిప్యాడ్లు, ఓటరు గుర్తింపు కార్డుల గురించి ఆయాగ్రామాలలో ఇవియంలు, వివిప్యాడ్లను చూపించి ఓటువేసే విధానం వివరించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి సహకరించాలని అదేవిధంగా ఓటర్లను ప్రభావితం చేసే అంశాల పట్ల జాగ్రత్తగా ఉండి ఎటువంటి ప్రలోభాలకు లొంగరాదని ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపి పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని సెక్టార్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఎంఇఓ జె. ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఆర్.కొండారెడ్డి, సెక్టార్ అధికారులు ఆర్.శ్రీనివాసులు, జి.సంజీవి, సచివాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## 16న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 16న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర అన్నారు. మంగళవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు



పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కృషి చేస్తున్నదని,ఇందులో భాగంగానే లోక్ అదాలత్ లను నిర్వహించి కేసులను పరిష్కరిస్తున్నదని తెలిపారు.వాది, ప్రతివాదులు కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టు కేసుల పెండింగ్ సమస్యకు లోక్ అదాలత్ పరిష్కారమని అన్నారు. కోర్టుల్లో పెండింగులో వున్నకేసుల్లో ఎక్కువగా క్రిమినల్ కేసులేనని, వాటిలో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కనిగిరి, పామూరు సీఐలు దాసరి వెంకటేశ్వరావు, రామా నాయక్, ఎస్సైలు త్యాగరాజు, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## నేను చట్టపరంగా పిఏబిసి ద్వారా ఆస్తులు కొన్నాను

### - నాదెండ్ల సుబ్రహ్మణ్యం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏబీఎన్ ఆస్తులు కొనడం జరిగిందని పట్టణానికి చెందిన నాదెండ్ల సుబ్రహ్మణ్యం ప్రకటన ద్వారా తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మార్కాపురం పట్టణంలో కొంతమంది నాపై కావాలని చెడు ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా నేను ఏబీఎం ఆస్తులను అక్రమంగా ఆక్రమించినట్లుగా, కొనుగోలు చేసినట్టుగా తమ ఇష్టం వచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారు. ఇది అబద్ధము. నేను చట్ట ప్రకారమే ఏబీఎం ఆస్తులను 1996- 97 సంవత్సరంలో కొనుగోలు చేశాను. నేను ఎవరిని బెదిరించి భయపెట్టి అక్రమంగా ఏబిఎం ఆస్తులను కొనుగోలు చేయలేదు. కావలికి చెందిన పిఏ బీసీ ద్వారా మాత్రమే కొనుగోలు చేశాను. ఇందుకు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు కోర్టు తీర్పులు నా దగ్గర ఉన్నాయి. ఎవరు వచ్చినా వాటి వివరాలను చూపిస్తాను. ఇక ఇటీవల కాలంలో కొంతమంది నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. నేను ఏబీఎం ఆస్తులను అక్రమంగా ఆక్రమించినట్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. నాకు ఎవరి ఆస్తులు అక్రమంగా అన్యాయంగా ఆక్రమించాల్సిన పనిలేదు. కొనుగోలు చేయాల్సిన అవసరం అంతకన్నా లేదు. గత 25 ఏళ్లుగా ఎన్.ఎస్.నగర్‌లో నివసించే ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారు. ఇది నచ్చని కొంతమంది వ్యక్తులు ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టే ఉద్దేశంతో రకరకాల వదంతులు ప్రచారం చేస్తున్నారు. ఇలా చేసే వారిపై నేను సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకుంటాను. ఎన్.ఎస్.నగర్‌లో కొంతమంది ప్లాన్ అప్రూవల్ లేకుండా ఇల్లు కట్టిన వారికి మాత్రమే నోటీసులు ఇవ్వాలని కోర్టు పేర్కొనగా అందులో నివసిస్తున్న అందరికీ నోటీసులు ఇవ్వాలని కోరడం చాలా విచిత్రంగా ఉంది. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఇకనైనా మానుకోవాలి పట్టణానికి చెందిన నాదెండ్ల సుబ్రహ్మణ్యం ప్రకటనలో తెలిపారు.

# మళ్లీ జగనన్నను సీఎంను చేసుకుందాం

### - వైయస్సార్ పార్టీ ఆవిర్భావ వేడుకలో అన్నా రాంబాబు





మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో సంక్షేమ పథకాలు పరుగులు పెట్టేందుకు మరోసారి ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 13 వసంతాలు పూర్తి చేసుకొని 14 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం వద్ద ఎమ్మెల్యే అన్నా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అన్నా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే అన్నా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగనన్న గడచిన 13 ఏళ్ళలో ఎన్నో సవాళ్ళను అధిగమించి, సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 95 శాతం హామీలను అమలు చేయడమే కాక, చెప్పని హామీలతోపాటు, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నారన్నారు. 12 సంవత్సరాల ప్రజా క్షేత్రంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించడం జరిగిందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల 10 నెలలుగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేసిందన్నారు. చరిత్రపుటలు ఎరుగని విప్లవాత్మక పాలనతో రాష్ట్రంలో ప్రతి గడప గడపకు ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలును చేకూర్చడం జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జగనన్న సంక్షేమ పథకాలు అద్భుతంగా భారతదేశానికి తలమానికంగా స్ఫూర్తిదాయకంగా ప్రతి ఒక్కరి గడప వద్దకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సహాయముతో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలోలేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టిన ఘనత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. జగనన్న అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత,వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ వాహన మిత్ర, వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫ, వైయస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ కాపు నేస్తం, ఈ బీసీ నేస్తం తదితర సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టిన ఘనత కేవలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్‌లు, మార్కాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, రాష్ట్ర, జిల్లా పలు అనుబంధ కమిటీ సభ్యులు, డైరెక్టర్‌లు, మండల, టౌన్ కన్వీనర్లు, మండల, టౌన్ జెసిఎస్ ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ట్రాక్టరు కాంట్రాక్టర్ పరం

### - చెత్తను ఎత్తివేయరు, ఇసుకను మాత్రం తోలుతారు

### - అధికార పార్టీ నాయకుల చేతుల్లో పంచాయతీ ట్రాక్టర్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పారిశుద్ధ పనుల కోసం డాక్టర్ను నియమిస్తే కాంట్రాక్టర్ పనుల కోసం ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వం పారిశుద్ధ్య నివారణకు మేజర్ పంచాయతీలకు ట్రాక్టర్లను మంజూరు చేసింది. ఈ ట్రాక్టర్ల ద్వారా గ్రామంలోని చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తరలించాల్సి ఉంది. కానీ అధికార పార్టీ నాయకులు పంచాయితీ ట్రాక్టర్లను కాంట్రాక్ట్ పనులకు వినియోగించుకుంటున్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ అధికారులు ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. తర్లుపాడు




పంచాయితీ ట్రాక్టర్ అధికార పార్టీ నాయకుల కాంట్రాక్ట్ పనులకు చేయడానికి ఉపయోగిస్తున్నారు. మంగళవారం పంచాయతీ డాక్టరు కొత్త సచివాలయ భవన నిర్మాణ పనులకు ఇసుక తోలడానికి ఉపయోగించారు. సాగర్ కాంట్రాక్టర్ ప్రైవేట్ ట్రాక్టర్ల ద్వారా తోలించుకోవలసి ఉండగా అధికార పార్టీ నాయకులు కావడంతో తన ఇష్టానుసారంగా ప్రభుత్వ ట్రాక్టర్‌ను కాంట్రాక్ట్ పనులకు ఉపయోగించుకుంటున్నారు. గతంలో కూడా ఈ ట్రాక్టరు పొలంలో కందికట్ట తోలడానికి ఉపయోగించారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు కుప్పలుగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ ట్రాక్టర్‌కు సంబంధించిన డ్రైవర్ ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. డ్రైవర్ జీతం కూడా ఒక అధికార పార్టీ కార్యకర్తకు ఇస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం అప్పుడప్పుడుపారిశుద్ధ్య కార్మికుల్లో పనిచేసే సరిగ్గా డ్రైవింగ్ చేయలేని ఒక వ్యక్తి నడుపుతున్నాడు. ప్రైవేటు పనులకు ట్రాక్టర్ ఉపయోగించడం పట్ల పంచాయతీ కార్యదర్శి అచ్యుత రావుని వివరణ కోరగా సచివాలయ నిర్మాణ పనులకు పంచాయితీ ట్రాక్టర్‌ను ఉపయోగించుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం పంచాయతీ ట్రాక్టర్ ను ప్రైవేటు పనులకు ఉపయోగించకూడదు. గ్రామంలో చెత్తని వ్యక్తి వేయాల్సిన ట్రాక్టరు ఇసుక తోలడానికి ఉపయోగించడం పట్ల ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ పిచ్చయ్య, యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు మండలంలోని యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. 10వ తరగతి వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ భాషా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాచర్ల మండల విద్యాశాఖ అధికారులు శివ కోటేశ్వరరావు, గిరిధర్



శర్మలు హాజరై విద్యార్థులకు పరీక్షలు రాయడంలో మెలకువలు, సూచనలు తెలియజేస్తూ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు గౌస్ బాషా మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రత్యేకతను నిర్వహించామని, అందరూ ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల చైర్మన్ శ్రీనివాసులు, దాత మొర్రి పిచ్చయ్యలు మాట్లాడుతూ 10.వ తరగతి సర్టిఫికెట్ అనేది విద్యార్థి దశలో పొందేటువంటి మొదటి సర్టిఫికెట్ అని, దీని ఆధారంగా కొన్ని కోర్సుల్లో, ఉద్యోగాల్లో వెయిటేజ్ లభిస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు, బండి రాజుకు, పాఠశాల చైర్మన్ శ్రీనివాసులకు, ముఖ్య అతిథులు మండల విద్యాశాఖాధికారులు శివకోటేశ్వరరావు, గిరిధర్ శర్మలకు సన్మానం చేశారు. తమ సబ్జెక్టులో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి ఇస్తామని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి బండి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు వేసే విధానంపై అవగాహన

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో గల మెయిన్ బజార్‌లో రామాలయం గుడి వద్ద ఈవియమ్ ద్వారా ఓటు ఎలా వేయాలో ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా ట్రైనింగ్ ఏవైర్



నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఏఓ వెంకటేశ్వర్లు సదస్సుకు విచ్చేసిన ఓటర్లకు ఓటు వేసే విధానాన్ని అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో విఆర్ఓ భాస్కర్ రెడ్డి, ఏఎస్ఐ రామకృష్ణ రెడ్డి, విఆర్ఏలు రంగారావు, రసూల్, చెన్నయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి, వెల్ఫేర్ శ్రీధర్ రెడ్డి, ఓటర్లు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎంగా జగన్ ఉండాలి

## 10వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కృష్ణ చైతన్య





పొదిలి,మేజర్ న్యూస్ : పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఉండాలని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం స్థానిక పదో వార్డులో మందలపు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు వైకాపా నాయకులకు మందలపు శ్రీనివాస్ రెడ్డి పూలమాలు చేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తులత విశ్వనాధపురం సెంటర్లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేశారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, రాములవీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు ,గుంటూరి పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మి , మైనార్టీ నాయకులు రోటి యస్థాని, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముల్లా హసన్ వలి, ముల్లా జాకీర్ , షేక్ రియాజ్ , షేక్ నాసరవలి, షేక్ సందని, ముక్కు శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, కలశం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వైకాపా 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....**

వైకాపా 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాలుగో సచివాలయంలో అన్నా కృష్ణ చైతన్య వైకాపా జెండా ఆవిష్కరించారు. అనంతరం వైకాపా 15వ ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైకాపా మండల, పట్టణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ చేయూత పథకం చెక్కులు పంపిణీ



చీమకుర్తి, మేజర్న్యూస్ః చీమకుర్తి పట్టణంలో వైఎస్సార్ చేయూత కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ చేయూత పథకం క్రింద చీమకుర్తి మండల డి.ఆర్.డి.ఏ.,పరిదిలో 2382 మందికి 4 కోట్ల 46 లక్షల 62 వేల 500 రూపాయలు, చీమకుర్తి పట్టణ మెప్మా ఆధ్వర్యంలో 966 మందికి 1 కోటి 77 లక్షల 37 వేల 500 రూపాయల చెక్కులను రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదగా అందజేశారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభలో థాంక్యూ సిఎం సార్ అంటూ ప్లకార్డులను మహిళలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరపు రాజ్యలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఏపియం ఎల్.కోటేశ్వరరావు, మెప్మా సిఎంఎం సంపత్, కౌన్సిలర్లు, కోఆప్షను సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మెప్మా డిఈఓ చిరంజీవి, ఆర్పీలు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు క్లస్టర్ -8 పరిధిలోని పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే గొట్టిపాటి సమీక్ష

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పురపాలక సంఘ పరిధిలోని క్లస్టర్ 8 పరిధిలోని పార్టీ శ్రేణులతో కామేపల్లి కళ్యాణమండపం నందు మంగళవారం జరగనున్న సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారని పార్టీ కార్యాలయ ప్రతినిధి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి బూత్ వారి సమావేశం జరుగుతుందని అన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పట్టణంలోని 172,173,174,175,176,171, 163,164,165, 166,161,162,153, 152,167,155 లలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో, కార్యకర్తలతో సమీక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా బూత్ లలోని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, బూత్ ఇన్చార్జీలు, ఏజెంట్లు, పేజీ నేస్తం సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

# ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

ముండ్లమూరు, మేజర్న్యూస్: ప్రజలు సంక్షేమమే జగనన్న లక్ష్యం అని అందులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్



రెడ్డి కోరారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో మంగళవారం వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సెంటర్‌లో గల వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత జగనన్న అని అన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని 5లక్షలు ఉన్నా ఆరోగ్యశ్రీని 25లక్షలకు పెంచటం జరిగిందని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయులు ఆధ్వర్యంలో అన్నదానం

పొదిలి,మేజర్న్యూస్ : వైసీపీ 14వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా, వైసీపీ దివ్యాంగుల విభాగం మండల శాఖ అధ్యక్షులు దేవళ్ళ ఆంజనేయులు ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. శ్రీపతి నగర్‌లోని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆంజ నేయులు మాట్లా డుతూ సిఎం జగనన్నకు మరొకసారి అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మరింత మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో నరసింహారావు, మాలి, శ్రీను, ఆంజనేయులు పాల్గొన్నారు.



# వెలిగొండ ప్రాజెక్టుపై వైకాపాకు చిత్తశుద్ధి లేదు

## - ప్యాకేజి ఇవ్వకుండా ప్రారంభం విడ్డూరం - బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి ప్రశ్న....?



మార్కాపురం, మేజర్న్యూస్: ఇటీవల వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ అంశం తీవ్ర వివాదాస్పదం అవుతోంది. వైకాపా ప్రభుత్వ వ్యవహారంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ఫైర్ అవుతున్నాయి.. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి పైన వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికి బీజేపీ రాష్ట్ర మరియు జిల్లా నాయకుల ఆద్వర్యంలో మీడియాతో కలిసి వెలుగొండ్ల ప్రాజెక్ట్ కాలువలను సందర్శించి వాస్తవాలను తెలుసుకునేందుకు నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సోమవారం వెలిగొండ ప్రాజెక్టుని సందర్శించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వెలిగొండ మీద వైకాపాకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు.. రైతులకు, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వకుండా ఏకంగా ప్రాజెక్టుని జాతికి అంకితం చేయడం విడ్డూరమన్నారు. వెలిగొండ రిజర్వాయర్ లో నీటిని నిల్వ చేయాలి అంటే.. నిర్వాసితులను తరలించాలని.. ముందు అది చేయకుండా రేపు జులైలో నీరు ఇస్తామని అనడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడే ముఖ్యమంత్రి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది నిర్వాసితుల కుటుంబాల్లో అభద్రతాభావం ఏర్పడిందని అన్నారు. ప్రాజెక్టుని ప్రారంభించాలని అనుకున్నవారు.. ఆరు నెలల ముందుగానే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి నిర్వాసితులను పునరావాస ప్రాంతాలకు తరలించాలి.. అంతే కాకుండా గతంలో తవ్విన అప్రోచ్ కెనాళ్ళు, లింక్ కాలువలు పూర్తిగా పూడికతో నిర్వీర్యం అయ్యాయి.. వాటిలో పూడిక తీయడానికే ఐదారు నెలల సమయం పడుతుంది. ఇవేమి చేయకుండా ఆగమేఘాల మీద ఎన్నికల కోడ్ వస్తుందేమో అన్న ఉద్దేశంతో ప్రారంభించి రైతులను అన్యాయం చేశారని ఏలూరి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెండింగులో ఉన్న పనులను పూర్తి చేసి నిర్వసితులకు ప్యాకేజీ ఇవ్వాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొన్నారు.

## ఉభయ దేవాలయాల హుండీల ఆదాయం రూ.13,76,867లు

త్రిపురాంతకం, మేజర్న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలోని శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి, శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి ఉభయ దేవాలయాల్లోని హుండీల లెక్కింపు కార్యక్రమం మంగళ వారం జరిగింది. ఉభయ దేవాలయాల్లోని భక్తులు వేసిన కానుకలు ఒక నెల 12 రోజుల్లో 13 లక్షల 76 వేల 867 రూపా యలు మంగళవారం లెక్కిం పులో ఉభయ దేవాలయాల ఆదాయం వచ్చినట్లు ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డిలు తెలిపారు. వివరాల్లోకి వెళితే శివాలయంలో ఏడు లక్షల 85 వేల 539 రూపాయలు అమ్మవారి ఆలయంలో ఐదు లక్షల 20వేల 64 రూపాయలు కాగా అన్నదానం నకు వచ్చిన విరాళము 71 వేల రెండు 264 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు.



## ఇవిఎంలపై ఓటర్లకు అవగాహన

పొదిలి,మేజర్న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని కొత్తపాలెంలోని పోలింగ్ బూతు వద్ద ఇవిఎంల వినియోగంపై తహసిల్దార్ మహ్మద్‌జియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై కోటయ్య, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, ఆర్ఐ కె.సుబ్బారావు, ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు హక్కునుఎలా ఉపయోగించుకోవాలని డెమో నిర్వహించారు.



## టిడిపి గెలుపునకు శ్రమించాలి

### దామచర్ల సమక్షంలో 15వ డివిజన్ వైసీపి నేతలు టీడీపి తీర్థం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ క్యాడర్‌కు సూచించారు. నగరంలోని జనార్దన్ నివాసం నందు 15వ డివిజన్ చెందిన వైసీపీ నాయకులు ఉప్పాల సాయి, మువ్వల సోమరాజు, సంగ సాయి, అన్నపురెడ్డి కోటి, ఉప్పలపాటి వెంకటేశ్వర్లులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేశారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులకి సుమారుగా 45 మందికి జనార్దన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఓటు రూపంలో సైకో జగన్‌కు బుద్ధిచెప్పండి

**టిడీపికి పట్టం కట్టండి**

**ఎన్నడూలేని విధంగా ఒంగోలును అభివృద్ధి చేస్తా**

**క్లాపేటలో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం ఒంగోలు నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని క్లాపేటలో నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఇంటింట పర్యటించారు. వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుం టున్నారు. డివిజన్‌లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, క్లస్టర్ ఇంచార్జి షైక్ కపిల్ బాషా, బండారు మదన్, 11వ డివిజన్ అధ్యక్షులు గంగవరపు సందీప్, పుల్లంశెట్టి మని, గుర్రాల రాజ్ విమల్, ఎద్దు శశికాంత్ భూషణ్, తెనాలి సింగ్ మాస్టార్, జెన్నీ దివాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'నాడు - నేడు'తో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ

**జిల్లాలో ప్రకాశించిన 'నాడు - నేడు' పథకం**

**రూ.431 కోట్లతో ఒంగోలులో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి**

**జిల్లాలో పర్యటించిన ఏపీ ఈడబ్ల్యూఐడీ ఛైర్మన్ యనమల నాగార్జున యాదవ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్యను ప్రవేశపెట్టి, అధునాతన బోధనా విధానలను విద్యార్థులకు కల్పించాలనే ఆలోచన దేశంలోనే ప్రప్రథమంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక వసతుల సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) యనమల నాగార్జున యాదవ్ తెలియజేశారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఉన్నతమైన మార్పులను, అదనంగా నిర్మించిన తరగతి గదులను, నిర్వహిస్తున్న డిజిటల్ క్లాస్ రూమ్స్‌లను పరిశీలించేందుకు ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన నాగార్జున యాదవ్ జిల్లాలోని పలు పాఠశాలను సందర్శించి నాడు-నేడు పనులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి, నాడు-నేడు కార్యక్రమం ద్వారా జరిగిన అభివృద్ధి పనులను వాకబు చేశారు. 10 రకాలైన మౌలిక వసతులు తప్పకుండా ప్రతి ప్రభుత్వ బడిలోను విధిగా ఉండాలనే ఒక ఉన్నత ఆశయంతో ప్రకాశం జిల్లాలోని 38 మండలాల్లో 1992 పాఠశాలల్లో 431 కోట్లు ఖర్చు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలియజేశారు. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు ఏపీ మోడల్ పాఠశాల, గుండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఒంగోలు పట్టణంలోని బండ్లమిట్ట బాలికల ఉన్నత పాఠశాల, సింగరాయకొండ ఏఆర్సీ అండ్ జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నాగార్జున యాదవ్ ఏపీఈడబ్ల్యుఐడిసి బృందం సందర్శించారు. రాష్ట్రంలో రూ.17వేల కోట్ల పైగా వెచ్చించి ప్రభుత్వ బడుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభివృద్ధి చేసారని, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించారని, ఈ అవకాశాన్ని విద్యారులందరు తప్పక ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. గతంలో పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేక చాల ఇబ్బందులు పడేవాళ్లమని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే మా బడి ముఖచిత్రమే మారిపోయిందని, మరుగుదొడ్ల నుండి ఐఎఫ్పి ప్యానెల్స్ దాక ఈ ప్రభుత్వం మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించిందని అందుకుగాను ముఖ్యమంత్రి జగన్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నామని విద్యార్థులు తెలియజేశారు. ఈ పర్యటనలో ఏపీఈడబ్ల్యుఐడిసి ఈఈ భాస్కర్ బాబు, డీఈ విశ్వనాథం, ఏఈ జగన్, రామోహన్రావు పాల్గొన్నారు.

## గోరంట్ల రవిని కలిసిన టిడిపి శ్రేణులు



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా నియమితులైన గోరంట్ల రవికుమార్‌ను దొనకొండ మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో దొనకొండ మండల నాయకులు వీరప్పనేని వెంకన్న చౌదరి, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, తాండ్ర వెంకటేశ్వర్లు, పులిమి రమణా యాదవ్, కామేపల్లి చెంచయ్య, సింగమనేని హనుమంతు, వేగినాటి అల్లూరయ్య, వల్లపునేనీ ఆదినారాయణ విప్పర్ల శేషు, విప్పర్ల వెంకటరామయ్య, పనిదపూ వీరాంజి, బోయపాటి సుబ్బయ్య, పులిమి శివ, షేక్ సుభాని, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ-తెదేపా నేతలు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు మండలంలోని మణికేశ్వరం గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ ప్రిలిమినరీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి బుల్లియ్య, మురికిపూడి కళ్యాణ్,వర్ధనరావు, రవీంద్ర,ఏలియ్య,గండి వినయ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిరామాలయం వార్షికోత్సవంలో కుందురు నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నాయిబ్రాహ్మణ కాలనీలోని శ్రీ పట్టాభి రామస్వామి ఆలయ వార్షికోత్సవం వేడుకల్లో వైఎస్సార్సీపీ సమనవ్యకర్త కుందురు నాగార్జునరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం నాగార్జునరెడ్డిని ఘనంగా శాలువా పూల మాలతో సత్కరించారు. ఆయన వెంట వైసిపి నాయకులు కడప వంశీధర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి : గోరంట్ల



**కూటమి విజయం ఖాయం**

**రాష్ట్ర, యువత అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం**

**తల్లికి చెల్లికి న్యాయం చేయని వాడు రాష్ట్రానికి ఏమి చేస్తాడు**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అరాచకపాలన చరమ గీతం పాడి టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ పిలుపు నిచ్చారు. మండలంలోని పలుగ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు రవికుమార్‌ను కలసి అభినందనలు తెలిపారు. ముండ్లమూరు, పోలవరం, శంకరాపురం, పసుపు గళ్ళు, వేములబండ, ఊళ్ళగల్లు, కెల్లంపల్లి, పులిపాడు, వేముల, ఈదర, బొప్పిడి వారిపాలెం, మక్కెన వారి పాలెం, మారెళ్ల సింగన్న పాలెం, నాయుడు పాలెం, కొమ్మవరం గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కూటమి విజయం ఖాయం అని, మరోసారి ప్రజలను మోసం చేసేందుకు జగన్ సిద్ధం అయ్యాడని అన్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని సైకో జగన్ సర్వనాశనం చేసాడని అన్నారు. రాష్ట్రం, యువత భవిష్యత్‌తో చెలగాటం ఆడు కున్నారని, రివర్స్ టెండరింగ్ పేరుతో వ్యవస్థలాన్నీటి నాశనం చేసాడని అన్నారు. అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం అన్నారు. సొంత బాబాయి చంపించి టిడిపి నాయకులు మీద ఆరోపణలు చేసిన జగన్ అధికారం కోసం మరోసారి ప్రజలను మోసం చేయటానికి సిద్ధంగా ఉన్నాడని సైకో కుయుక్తులను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. తల్లికి, చెల్లెల్లు కు న్యాయం చేయని సైకో రాష్ట్రంలోని మహిళకు ఏమి న్యాయం చేస్తారని రవికుమార్ ప్రశ్నించారు. కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని గోరంట్ల రవికుమార్ కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాస్, ముండ్లమూరు సర్పంచ్ గురవయ్య, ఈదర, మారెళ్ల,పోలవరం యంపిటిసిలు అంకారావు, సుబ్బారావు, తుమటి శ్రీను, వేములబండ సర్పంచ్ ప్రసాద్,మాజీ జడ్.పి.టి.సి పౌల్, మాజీ సర్పంచ్‌లు మాలెంపటి మల్లిఖార్జున రావు, జిల్లెలముడి చౌదరి, నిడమానూరి శ్రీను, బద్రి గోపాల్ రెడ్డి, చావా బ్రాహ్మయ్య, నాయకులు గుంటుపల్లి రంగ నాయకులు, చింత పల్లి వెంకట స్వామి, చొప్పరపు నాగేశ్వరరావు, మేదర మెట్ల కొండలరావు, వీరపనేని నాగమల్లి, గోపనబోయిన శ్రీను, కొర్రపాటి బుచ్చి బాబు, కొర్రపాటి శ్రీను,హైటెక్ శ్రీను, మాజీ యంపిటిసి పరుచూరి అంజయ్య, మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మి రెడ్డి కాస అంజిరెడ్డి, కుమ్మిత పేరా రెడ్డి, మానం శ్రీనివాసరావు, పవన్, కృష్ణ, బేతపూడి శ్రీను, రాష్ట్ర ఎస్.సి.సెల్ సభ్యులు తెల్లయ్య తదితరులు కలసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.

# పేదల పాలిట పెన్నిధిగా మారిన వైయస్సార్ పార్టీ






కందుకూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త బుర్రా మధుసూదన్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి పార్టీ కి రెండు కళ్ళు గా మారాయి అని అన్నారు.డాక్టర్ వైయస్సార్ పేదల కోసం ఒక్క అడుగు ముందుకు వేస్తే వైయస్సార్ తనయుడు జగన్మోహన్రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి పేదల పక్షాన నిలబడినారు అందుకే వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పేదలు పాలిట పెన్నిధిగా మారింది. ప్రతి గుండె వైయస్సార్ జెండాను అజెండాగా మార్చుకున్నది అని అన్నారు. కందుకూరు నియోజకవర్గం లో జగనన్న ప్రోద్బలంతో శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డి అమలు చేసిన సంక్షేమం అభివృద్ధి బుర్రా మధుసూదన్ యాదవ్ అను నన్ను పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి ని గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అభిమానులు సమక్షంలో భారీ కేక్ ను కటింగ్ చేసి పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ , రాష్ట్ర నాయకుడు గణేషం గంగిరెడ్డి, జిల్లా నాయకులు డి.సిహెచ్.మాలకొండయ్య, రేణమాల అయ్యన్న, వల్లూరి కోటేశ్వరరావు,కొత్తారాఘవ రెడ్డి, సచివాలయం కన్వీనర్లు తలారి ప్రసన్న కుమారి, నగళ్ళ నారయ్య, షేక్ రహీం, మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

## వేములపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు పంచాయతీ సచివాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిలార్ బాషా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ స్థాపించి 14 సంవత్సరాలు అటు ప్రతిపక్షంలోనూ ఇటు అధికారంలోనూ జగనన్న వెంట ఉండి పార్టీని నడిపించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేశారని



రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండారెడ్డి, రమణారెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య సంఘం వేములపాడు శాఖ అధ్యక్షుడు చెక్క బాల, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆకుతోట ప్రతాప్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అధ్యక్షుడు దేవయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు పెద్దన్న, కోటేశు రాయ వెంకటేశ్వర్లు , గ్రామ కార్యకర్తలందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో లింగంగుంట్ల, వేములపాడు, మహమ్మదాపురం గ్రామాల పార్టీ అభిమానులందరూ పాల్గొనడం జరిగింది.

## చిలకలూరిపేట సభ ఏర్పాట్లలో ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 17న సాయంత్రం 5 గంటలకు చిలకలూరి పేటలో టిడిపి - బిజెపి - జనసేన ఆధ్వర్యంలో ఉమ్మడిగా భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నారు. ఈ సభ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ ఒకే వేదికపై కనిపించబోతున్నారు. బహిరంగ సభ నిర్వహణ పై ఇప్పటికే ఉమ్మడిగా కమిటీలు ఏర్పాటు చేయగా, కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ను ఫుడ్ మరియు వాటర్ కమిటీలో సభ్యుడిగా నియమించారు. ఈ నేపథ్యంలో బహిరంగసభ నిర్వహణ, ఏర్పాట్లపై ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు సమావేశానికి హాజరయ్యారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన నారా లోకేష్‌కు పూలబొకేతో నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

# మనమేంటో అధిష్టానానికి తెలియజేద్దాం

**- మానుగుంట అభిమానులు ఆత్మీయ సమావేశం**

**- రాజీనామాలకు సిద్ధమౌతున్న సర్పంచ్‌లు,ఎంపిటిసిలు**

**- వేచిచూసే దోరణిలో వివిపాలెం మానుగుంట అభిమానులు**





కందుకూరు, మేజర్‌న్యూస్: కందు కూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అభిమానుల ఆత్మీయ సమావేశాలు గుడ్లూరు, వలేటివారిపాలెం మండలాల్లో జరిగాయి. గుడ్లూరులోని ఒక ప్రైవేటు మామిడి తోటలో మంగళవారం మానుగుంట అభిమానులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొందరు నేతలు మాట్లాడుతూ టికెట్టు నిరాకరించడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. అందువలన మనమంతా ఒక తాటిపై నడిచి మనం ఏంటో అధిష్టానానికి తెలియజేద్దాం అన్నారు. కొంతమంది నేతలు మానుగుంట మహీధర్ రెడ్డి నిర్ణయం ప్రకారం మనమంతా నడుచుకుందామని తెలియజేశారు. కొంతమంది సర్పంచులు ఎంపీటీసీలు మూకుముడిగా రాజీనామాలు ప్రకటిద్దామని చర్చించుకున్నట్లు తెలుస్తుంది.

**వలేటివారిపాలెంలో..................**

మండల కేంద్రమైన వలెటివారి పాలెం లో మంగళవారం మానుగుంట అభిమానులు వైస్సార్సీపీ నాయకులు ఆత్మీయ సమావేశం జరిగింది. అభిమానులు మహీధర్ రెడ్డి నిర్ణయం కోసం వేచి చూద్దాం అని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో జడ్పీటిసి,ఎంపిపి, సర్పంచ్‌లు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్నవారిలో జడ్పీటిసి ఇంటూరి భారతి,హరిబాబు ఎంపిపి పానుగోటి మౌనిక,మహేష్, స్వర్ణ నరసింహం,చౌదబోయిన యానాది, చింతలపూడి రవీంద్ర, వడ్లమూడి నరసయ్య.యాళ్ల సుబ్బరాజ్యం, డేగ వెంకటేశ్వర్లు, ఇరపని సతీష్, చెన్నూబోయిన ఓబులుకొండూ, ప్రగడ వెంకటేశ్వర్లు, అనుమోలు అమరేశ్వరి, వెంకటేశ్వర్లు, మన్నం వెంకగమ్మ, గడ్డం భవాని, పర్రె కనకరత్నం,కొల్లూరి లక్ష్మమ్మ,దాచర్ల శాంతమ్మ , నత్త రజని. గురిజాల కృష్ణయ్య. ఎర్రమలి మాల్యాద్రితదితరులు ఉన్నారు.

## మహిళల పక్షపాతి సీఎం జగన్

**- మంత్రి మేరుగు నాగార్జున**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మహిళల పక్షపాతి సీఎం జగన్మోహన్ రెడ్డి అని, వచ్చే ఎన్నికల్లో జగనన్న మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో మంగళవారం చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ 45 ఏళ్ల నుండి 60 ఏళ్లలోపు మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు నాలుగు విడతలగా చేయూత పథకం ద్వారా వారిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

**పనికి వెళ్లిన వారు సైతం హాజరు.....**

లబ్ధిదారులందరూ సభకు రాకుంటే చేయూత పథకం కట్ అవుతుందని వాలంటీర్లు చెప్పడంతో పనులకు వెళ్లిన వారి సైతం సభకు వచ్చారు. సభ జరిగినంత సేపు కుర్చీలు లేకపోవడంతో మహిళలు నిలుచొని ప్రసంగాలు వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు సరిపడా కుర్చీలు వేయకపోవడంతో మహిళలు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణా కోటిరెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు మండవ అప్పయ్య, వివిధ గ్రామాల నాయకులు, సర్పంచులు, అధికారులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

### దిశా అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: జిల్లా అభివృద్ధి కమిటీ దిశా సమావేశంలో ఎంపిపి గాయం సావిత్రి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో కనిగిరి టూ వేములపాడువెళ్లే రహదారి పూర్తిగా గుంతలతోటి ప్రయాణానికి చాలా ఇబ్బందిగా ఉన్నందున దానికి సంబందించిన రోడ్డు కాంట్రాక్ట పనులు త్వరగా పూర్తి చేయాలని లేదా తాత్కాలికంగా గుంతలు పూడ్చి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కలెక్టర్‌ని కోరారు. కలెక్టర్ స్పందించి స్వయంగా మండలానికి వచ్చి చూస్తానని సమస్యను తొలగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## దీక్షలో అంగన్వాడీ ఆయాలు

**- ప్రమోషన్స్ ఇవ్వాలని మంత్రికి వినతి**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ ఆయాలుగా పనిచేస్తున్న వారికి టీచర్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి మేరుగు నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు బంకా సుబ్బారావు మాట్లాడుతూ మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల నేలటూరు-1, సంతనూతలపాడు మండలం గుమ్మనం పాడు పంచాయతీ పరిధిలోని బొడ్డపాటి వారి పాలెంలో ఆయాలుగా పనిచేస్తున్న డి.ధనలక్ష్మి, జి.గోవిందమ్మకు టీచర్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. జీవో 102 ప్రకారం అర్హత ఉన్నా,రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ప్రమోషన్స్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దిపాడు ప్రాజెక్టు ధనలక్ష్మి, అంగన్వాడి ఆయాలు ఉన్నారు.

## వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ పథకం ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రైల్వే మంత్రిత్వ శాఖ భారతీయ రైల్వేలో మూడంచెల అంశాలతో ఏర్పాటుచేసిన వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ పథకాన్ని ప్రారంభించుటకు ముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య హాజరై పథకాన్ని ప్రారంభించి మాట్లాడుతు ఈ పథకం ద్వారా రైల్వే స్టేషన్లో సాంప్రదాయస్థానిక ఉత్పత్తుల ప్రదర్శన విక్రయం, గరిష్ట ఆకర్షణ కోసం వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ విక్రయశాలలు కేటాయించబడినవి. ఈ పథకం ద్వారా వ్యక్తిగత కళాకారులు వృత్తిదారులు చేనేత కార్మికులు గిరిజనులు స్వయం సహాయక బృందం సభ్యులు సామాజిక సంస్థల అనుబంధం సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సభ్యులు మొదలగువారు లబ్ధిదారులుగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 127 రైల్వే స్టేషన్లో 133వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ యూనిట్ల గిద్దలూరు రైల్వే స్టేషన్లో అంకితం చేయబడింది.

## వాటర్ ప్లాంట్లు తనిఖీ చేసిన కమిషనర్



పొదిలి,మేజర్‌న్యూస్ : పట్టణంలోని పలు వాటర్ ప్లాంట్లను మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఫిల్టర్ బెడ్స్ ఎన్ని రోజులకు ఒక మారు మారుస్తున్నారు, స్వచ్ఛమైన నీరు అందిస్తున్నారా అంటూ ఆరా తీశారు. ప్లాంట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అవసరమైన అన్ని అనుమతులు ఉండాలని చెప్పారు.

# పేదల బతుకుల్లో వెలుగు నింపిన జగన్

- తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న సీఎం జగన్
- ఘనంగా వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాజన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వం అయితే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఐదేళ్ల సుపరిచిత పరిపాలనలో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంగళవారం జరుగుమల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. తొలుత పార్టీ జెండాను ఎగరవేశారు అనంతరం వైయస్సార్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జరుగుమల్లి వైసిపి యువ నాయకుడు మండల ఉపాధ్యక్షుడు దుంప అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 2019 సంవత్సరంలో ప్రజలు జగనన్న ప్రభుత్వం కోసం ఓట్లు వేసి గెలిపించారు. అయితే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల కోసం వారి జీవితాలు బాగుండటం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అవి ప్రజలకు చేరాలి అనే ఉద్దేశంతో గ్రామాల్లోని గ్రామ వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి అదే గ్రామంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయటం పేద ప్రజలకు ఒక వరంగా కల్పించడం మహనీయుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మండల ఉపాధ్యక్షుడు దుంప అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మెల్కొన్నారు. రాజవయ్యా మహారాజ వయ్యా అంటూ ప్రజలు రాజన్న బాటలో నడుస్తూ ఇప్పుడు జగనన్న బాటలో వచ్చి మంచి ఫలితాలు సాధించి జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పథకాలు కల్పించడం ఇది గొప్ప విశేషం అని ఏ ప్రభుత్వం ఎంతవరకు ఇటువంటి పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇటువంటి పథకాలు పేదలకు అందడం చాలా కష్టంగా ఉండేది అన్నారు అయితే ప్రధానంగా పథకాలు గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి ఆ పథకాలు పచ్చ చొక్కాలకే పరిమితమయ్యాయని, ప్రజలు విసిగి చెందిన మంచి నాయకత్వం ప్రజలను కాపాడుకునే నాయకుడు కావాలి అనే ఉద్దేశంతో ప్రజలు రావాలి జగన్ కావాలి జగన్ అంటూ ఉద్దేశంతో భారీ ఓట్లు వేసి జగన్ ప్రభుత్వం వచ్చే విధంగా ప్రజలు సహకారంతోనే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయనకు గుర్తు చేశారు. 2024లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో 2019లో ప్రజలు ఏ విధంగా వైసీపీ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేశారో 2024 కూడా మళ్లీ వైసీపీ ప్రభుత్వం వచ్చే విధంగా కలిసి మనిషి పనిచేసి పార్టీ కోసం పనిచేసి మళ్లీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కంకణం కట్టేందుకు శ్రీకారం చుట్టాలని మండల ఉపాధ్యక్షుడు దుంప అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సం దర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కె.ప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ కె.పున్నారావు, మాజీ సర్పంచ్ మండల జేఏసీ కన్వీనర్ టి.రామ చంద్రయ్య, మండల వైసీపీ కన్వీనర్ మదన్ మనో హర్, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండలంలోని ఓలేరు శివారు వెంకట్రాజ్ నగర్‌లో తెలుగుదేశం,జనసేన పార్టీలు ప్రవేశపెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో, సూపర్ 6 పథకాలను మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే విధంగా మీరంతా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు,నాయకులు భాస్కరరావు,తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమ కోసమే వైయస్సార్ పార్టీ ఆవిర్భావం తిరుపత రెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రజలకు సంక్షేమం కోసమే వైయస్సార్ పార్టీ ఆవిర్భవించడం జరిగిందని ప్రకాశం జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు మంగళవారం మండలంలో వైయ స్సార్ 14వ ఆవిర్భావ వేడుకలు జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మండల వైసీపీ నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. వెలిగండ్ల బస్టాండ్ సెంటర్లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే వైయస్సార్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో పథకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ పోలా సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైసీపీ ముఖ్య నాయకులు ఆకుల రాజ్ కుమార్ నాయుడు, గంజి రవీం ద్రారెడ్డి, సర్పంచ్ గజ్జల నాగేశ్వరరావు, అంకిరెడ్డి, నాగిరెడ్డి, ఎలికా నారాయణ, తాతపూడి నాని, కే.వెంకట్రామయ్య, తాతపూడి నవ కుమార్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల రైల్వే స్టేషన్‌లో చేతివృత్తుల స్టాల్ ప్రారంభం



బాపట్ల,మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ కార్యక్రమంలో భాగంగా బాపట్ల రైల్వే స్టేషన్లో వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ స్టాల్ ను ప్రధానమంత్రి చేతుల మీదుగా రైల్వేలో జరిగిన ప్రగతి గురించి డిజిటల్ మీడియా ద్వారా మన లోకల్ చేతి ఉత్పత్తులను తెలియజేసే విధంగా అన్ని రైల్వే స్టేషన్లలో స్టాల్స్ ను జండా ఊపి ప్రధానమంత్రి ప్రారంభిం చారు .ఈ కార్యక్రమంలో ఏడి ఇ ఇ ధర్మేంద్ర స్టేషన్ మేనేజర్ మీనా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ స్వచ్ఛ జిల్లా కన్వీనర్ బాల నారాయణ చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ టి గీత బుకింగ్ సూపర్వైజర్ సిరాజ్ బిజెపి పార్టీ సభ్యులు స్టేషను సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బదిలీపై వెళ్ళిన పోలీస్ అధికారులకు వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ .ఇటీవల జరిగిన బదిలీలలో బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్ విశాఖపట్నం క్రైమ్ ఏసిపి గా, బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు మైదుకూరు డిఎస్పీ గా, చీరాల డిఎస్పీ ఎస్.ప్రసాద్ రావు ఇంటలిజెన్సీ విభాగానికి, బాపట్ల ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ ప్రకాశం సోషల్ మీడియా విభాగానికి బదిలీపై వెళ్ళినారు. వీరికి మార్చి 12 న మంగళవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ వీడ్కోలు అభినందన సభ నిర్వహించి జిల్లాలో విశేష సేవలు అందించి బదిలీపై వెళ్ళిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి బదిలీపై వెళుతున్న చోట కూడా సమర్ధవంతంగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు అభినందన



సభలో ప్రస్తుత అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేస్వర్ గారు, సబ్ ఏసి సిహెచ్ మహేష్ , చీరాల డిఎస్పీ ఎస్.ప్రసాద్ రావు, రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ , బాపట్ల డిఎస్పి సిహెచ్. మురళీకృష్ణ కృష్ణ , డీఎస్పీ క్రైమ్ సిహెచ్ శ్రీనివాసరావు , ట్రైనీ డిఎస్పి విద్యశ్రీ, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా గరికపాటి

దర్శి మేజర్ న్యూస్. జనసేన ఆవిర్భవ దినోత్సవం ఈ నెల 14న జరగనుంది. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అమెరికా లోని డల్లాస్ నగరంలో జరగబోయే జనసేన ఆవిర్భావ వేడుకలలో ముఖ్య అతిథిగా దర్శి జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ పాల్గొన్నానున్నారు. 16వ తేదీ నుండి దర్శి నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని పార్టీ కార్యాలయం మేనేజర్ కోటి తెలిపారు.

## 17న చిలకలూరిపేట బహిరంగ సభను జయప్రదం చేయాలి: బిఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులతో, క్లస్టర్ ఇంచార్జిలతో మండల సెక్రటరీలతో సమా వేశంను సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ చిలకలూరిపేటలో సాయంత్రం 5గంటలకు జరిగే టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి బహిరంగ సభను జయప్రదం చేయాలి



ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్నారు. అంతేగాకుండా నియోజకవర్గంలో ప్రతి క్లస్టర్ పరిధిలో జయహో బీసీ సదస్సులు నిర్వహించాలని, ప్రతి బూత్‌లలో శంఖరావం బాబు సూపర్ 6 రిజిస్ట్రేషన్‌లు జరగాలని, అలానే ప్రతి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించాలని నాయకులకు దిశానిర్దేశం సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, తేళ్ళ మనోజ్ కుమార్ ,గొల్లపూడి సుబ్బారావు, మద్దినేని హరిబాబు, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్, అవనిగడ్డ శేషయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జాబు రావాలన్నా అభివృద్ధి జరగాలన్న చంద్రబాబు రావాలి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ము ఖ్యమంత్రి అయితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెరుకుపల్లి తెలుగు దేశం పార్టీ టౌన్ అధ్యక్షులు నాగుల పున్నారావు అన్నారు.మంగళవారం చెరుకుపల్లి గౌడ పాలెం లో రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అంతా కలిసి కట్టుగా పనిచేసి చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రి నీ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు అమాంతంగా పెరగటంతో సామాన్య మానవులు బ్రతికే పరిస్థితి లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఈ నాలుగున్నర సంవత్సరాల పాలనలో పేదవాడి ఇంటి కల నెరవేరలేదన్నారు. మళ్లీ జగన్ కు ఓటేస్తే ఆంధ్ర రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళినట్టే అన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి పదివేల రూపాయలు ఇచ్చి వెంటనే టాక్స్ రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. అనంతరం చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు తెదేపా జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ ఆరు పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా



నాయకులు గుడపాటి శ్రీనివాసరావు తాత ఏడుకొండలు పి.కుమార్ స్వామి కేసాని రామకృష్ణ గౌడ్ మల్లాది రామకృష్ణ ఎం ఆర్ కే మూర్తి దివి రాంబాబు నాగుల నరేంద్ర మండల తాతాజీ కందుల వెంకటేశ్వరరావు దివి శ్రీనివాసరావు ఉప్పాల సాంబశివరావు నాగుల తిరుపతిరావు ఈ ఊరి కృష్ణారావు సొంటి కోటయ్య వీరంకి వెంకట శివ గాదె సాంబశివరావు వేము సోమయ్య వేణు మోహన్ బాబు సొంటి సుబ్బయ్య కొమ్మూరి రాధాకృష్ణమూర్తి ఇసంశెట్టి శ్రీనివాసరావు లచ్చి రామారావు కాటూరి శ్రీహరి పులికొండలు మోర్ల సీతారామయ్య గౌడ్ కాటూరి కొండలు కాటూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.